www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 39 బుధవారం, నవంబర్ 05, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## 'డిజిటల్ అరెస్ట్' స్కాంలపై ఎన్పీసీఐ హెచ్చరిక

**డిజిటల్ అరెస్ట్' పేరుతో కొత్త తరహా మోసాలు**

**పోలీసులు, సీబీఐ అధికారులమంటూ బెదిరింపులు**

**అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎన్పీసీఐ సూచన**

**సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫిర్యాదు చేయాలని వెల్లడి**



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా కొత్త తరహా సైబర్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) మిగతా 2లో...

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

**డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం**

**రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు**

**నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం**



**రంగారెడ్డి :** జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... మిగతా



# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

**చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్**

**రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్**

**నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే**



**హైదరాబాద్,నవంబర్ 4:** జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీ తో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీమణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకువచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ..మిగతా 2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు... ఆరుగురి మృతి!



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయ ప డ్డా రు. ప్రాథ మిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...మిగతా 2లో...

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

**న్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు : ఇసి**




**న్యూఢిల్లీ,నవంబర్ 4:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ఇప్పటికే బీహార్‌లో తీవ్ర నిరసనలు చెలరేగాయి. ఇప్పుడు బెంగాల్లో మమతా బెనర్జీ స్వయంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ క్రమంలో ఫేజ్-2.. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ మొదలు పెట్టినట్లు తెలిపింది. ఓటర్ల జాబితా ప్రక్షాళనను .. మిగతా 2లో...

# ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

**జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,నవంబర్ 4:** రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు... మిగతా 2లో...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

**తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ**

**పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ**

**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**



2లో.

## మంత్రి అజారుద్దీన్ కు రెండు కీలక శాఖలు

**తెలంగాణ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్**

**ఆయనకు శాఖలను కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి**

**మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతల అప్పగింత**

**అదేవిధంగా పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ కేటాయింపు**



2లో.

## జాబ్ క్యాలెండర్ తో మోసం

**ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు -నిరుద్యోగులను నిండా ముంచారు**

**జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

**మరోమారు షెడ్యూల్ ప్రకటించిన స్పీకర్**

**ఈ నెల 6నుంచి వరుసగా విచారణలకు సిద్ధం**



**హైదరాబాద్,నవంబర్4:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ షెడ్యూల్ ఇచ్చారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ మిగతా 2లో...

బుధవారం, నవంబర్ 05, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## మంత్రి అజారుద్దీన్ కు రెండు కీలక శాఖలు

ఇటీవల తెలంగాణ మంత్రిగా నియమితులైన భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో శాఖలను కేటాయించారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. క్రికెటర్‌గా దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన అజారుద్దీన్, రాజకీయాల్లోకి ప్రవేశించి గతంలో ఎంపీగా కూడా పనిచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కొత్త బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖను కేటాయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖను కూడా ఆయన పర్యవేక్షించనున్నారు.

### ఒక్క అవకాశం ఇస్తే

## తెలంగాణ సర్వనాశనం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ෆ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రెండోదశ ఎన్నికల ఓటరు జాబితా సవరణ

(మొదటి పేజీ తరువాయి)

బిహార్‌లో విజయవంతంగా పూర్తి చేసినట్లు పేర్కొన్న ఈసీ.. తాజాగా రెండో దశను ప్రారంభించినట్లు తెలిపింది. ఎస్ఐఆర్ రెండో దశలో ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, పుదుచ్చేరిలు ఉన్నాయని ఈసీ వెల్లడించింది. 321 జిల్లాలు, 1843 అసెంబ్లీ నియోజకవర్గాల్లో దాదాపు 51 కోట్ల ఓటర్లను కవర్ చేయనున్నట్లు తెలిపింది. ఎన్యూమరేషన్ ప్రక్రియ నెల పాటు డిసెంబర్ 4 వరకు కొనసాగుతుందని, అక్టోబర్ 27 వరకు ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించి పాక్షిక వివరాలు ఎన్యూమరేషన్ ఫారంలో (ఈఎఫ్) ఉంటాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్‌లో నిరసనలు మొదలయ్యాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కతాలో భారీ స్థాయిలో నిరసన ప్రదర్శన కొనసాగింది. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దీన్ని ఓ రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నారని దీదీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## జాబ్ క్యాలెండర్ తో మోసం

**ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు -నిరుద్యోగులను నిండా ముంచారు**

**జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత**

**ఆదిలాబాద్,నవంబర్ 4:** జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం.

## 'డిజిటల్ అరెస్ట్' స్కాంలపై ఎన్పీసీఐ హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం కీలక సూచనలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు పోలీసు, సీబీఐ, కస్టమ్స్, ఆదాయ పన్ను శాఖ అధికారులమంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు దోచుకుంటున్నారని హెచ్చరించింది.

**మోసం చేసే విధానం ఇదే...!**

ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసంలో నేరగాళ్లు మొదట సాధారణ ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత బాధితులను నమ్మించడానికి వీడియో కాల్స్‌కు మారతారు. తాము ప్రభుత్వ అధికారులమని చెప్పి, బాధితులపై లేదా వారి కుటుంబ సభ్యులపై మనీ లాండరింగ్, డ్రగ్స్ రవాణా లేదా పన్ను ఎగవేత వంటి తీవ్రమైన కేసులు నమోదయ్యాయని బెదిరిస్తారు. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అరెస్ట్ చేస్తామని హెచ్చరిస్తూ బాధితుల్లో భయాన్ని సృష్టిస్తారు. వీడియో కాల్స్ సమయంలో నకిలీ యూనిఫాంలు, ప్రభుత్వ లోగోలు, పోలీస్ స్టేషన్ వంటి నకిలీ నేపథ్యాలను సృష్టించి బాధితులను పూర్తిగా నమ్మిస్తారు. అంతటితో ఆగకుండా, తాము చెప్పేది నిజమేనని భ్రమింపజేసేందుకు వెనుక వైపు అధికారిక కార్యాలయాల్లో వినిపించే శబ్దాలు వచ్చేలా చూసుకుంటారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు కొంత మొత్తాన్ని తమ ఖాతాకు బదిలీ చేయాలని బాధితులపై ఒత్తిడి తెస్తారు. "మీ పేరును కేసు నుంచి తొలగించడానికి", "విచారణకు సహకరించడానికి" లేదా "రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్" వంటి మాటలు చెప్పి మోసపూరితంగా డబ్బులు బదిలీ చేయించుకుంటారు. ఇలాంటి అనుమానాస్పద కాల్స్ వస్తే ఏమాత్రం ఆందోళన చెందవద్దని ఎన్పీసీఐ సూచించింది. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఎప్పుడూ ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపవని, డబ్బులు డిమాండ్ చేయవని స్పష్టం చేసింది. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఇలాంటి ఆరోపణలు చేస్తే, వెంటనే కాల్ కట్ చేసి వారి వివరాలను ధృవీకరించుకోవాలని తెలిపింది. అనుమానాస్పద నంబర్ల నుంచి కాల్స్ వస్తే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి గానీ, లేదా టెలికమ్యూనికేషన్ శాఖకు చెందిన 'సంచార్ సాథీ' పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయాలని సూచించింది. మోసగాళ్లతో జరిపిన సంభాషణలకు సంబంధించిన మెసేజ్‌లు, స్క్రీన్‌షాట్‌లను భద్రపరుచుకుంటే, ఫిర్యాదు చేసేటప్పుడు అధికారులకు సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని ఎన్ పీసీఐ తన ప్రకటనలో వివరించింది.

## జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు


(మొదటి పేజీ తరువాయి)

అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేది లేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టారన్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో మూడు నెలల్లోగా విచారించి నిర్ణయం వెల్లడించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం జూలై 31న తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో నలుగురు ఎమ్మెల్యే విచారణను పూర్తిచేసిన స్పీకర్.. తాజాగా ఈ నెల 6 నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, డాక్టర్ సంజయ్ అనర్హతపై విచారణ చేపట్టనున్నారు. నవంబర్ 6న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లను విచారిస్తారు. ఈ నెల 7న పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీని విచారించనున్నారు. 12న తెల్లం వెంకట్రావ్, సంజయ్ పిటిషన్లపై రెండోసారి విచారణ కొనసాగనుంది.. 13న పోచారం, ఆరికెపూడి గాంధీల పిటిషన్లపై మరోసారి విచారణ నిర్వహిస్తారు. కాగా.. సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు గత నెల 31న ముగిసిన విషయం తెలిసిందే. దీంతో నాలుగు



రోజుల క్రితం ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణకు మరో రెండు నెలల గడువు ఇవ్వాలని శాసనసభ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టును కోరింది. నలుగురు ఎమ్మెల్యేల విచారణ మాత్రమే పూర్తయిందని.. అంతర్జాతీయ సదస్సులు ఉండటంతో గడువు సరిపోలేదని దేశ అత్యున్నత న్యాయస్థానానికి తెలిపింది.

6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## నక్సల్స్ కు మరో గట్టి ఎదురుదెబ్బ...

## ఆయుధ కర్మాగారాన్ని ధ్వంసం చేసిన డీఆర్‌జీ బలగాలు

**ఛత్తీస్‌గఢ్**

ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లాలోని దట్టమైన అడవుల్లో రహస్యంగా నడుపుతున్న ఆయుధాల తయారీ కర్మాగారాన్ని డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బలగాలు గుర్తించి ధ్వంసం చేశాయి. ఈ మెరుపుదాడిలో భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కోయిమెంట-ఎరపల్లి ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై అందిన పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు.

కొన్ని నెలలుగా మావోయిస్టులు ఈ ఫ్యాక్టరీని అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్నారు. సోలార్ ప్యానెళ్ల సహాయంతో నడిచే ఈ వర్క్‌షాప్‌లో ఆయుధాలను తయారు చేస్తున్నట్లు బలగాలు గుర్తించాయి. దాడి సమయంలో సగం తయారైన 17 నాటు తుపాకులు, బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లు, పెద్ద మొత్తంలో ఉక్కు రాడ్లు,



ట్రిగ్గర్ మెకానిజమ్స్, లేత్ మెషీన్లు, వెల్డింగ్ కిట్లు, డ్రిల్లింగ్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు మందుపాతరల తయారీకి సిద్ధంగా ఉంచిన జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, సర్క్యూట్ బోర్డులను కూడా సీజ్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ మీడియాకు వెల్లడించారు. కొద్ది వారాల క్రితం లొంగిపోయిన మావోయిస్టులు ఇచ్చిన కచ్చితమైన సమాచారంతోనే ఈ స్థావరాన్ని గుర్తించగలిగామని తెలిపారు. ఆ స్థావరంలో ఆర్మీ రైఫిళ్లతో సరితూగే ఆయుధాలను తయారు చేసేందుకు సంబంధించిన బ్లూప్రింట్లను కూడా కనుగొన్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 249 మంది నక్సలైట్లను మట్టుబెట్టినట్లు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు వంటి అగ్రనేతలు కూడా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. "వరుస ఎదురుదెబ్బలతో బలహీనపడిన మావోయిస్టులు, ఈ ఫ్యాక్టరీ ద్వారా మళ్లీ పుంజుకోవాలని చూశారు. కానీ మేం వారి ప్రయత్నాన్ని సమాధి చేశాం" అని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ అనంతరం స్థావరంలోని పేలుడు పదార్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసి, మొత్తం ఫ్యాక్టరీని దగ్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా సిబ్బంది సురక్షితంగా తమ శిబిరానికి చేరుకున్నారు.

## ఈవీఎంలు గట్టిగా నొక్కండి... ఆ మోత ఇటలీ దాకా వినపడాలి: అమిత్ షా

బీహార్‌లో మళ్లీ 'జంగిల్ రాజ్' (అరాచక పాలన)ను ప్రజలు కోరుకోవడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవిల పాలనలో రాష్ట్రం అరాచకంగా మారిందని, ఆ చీకటి రోజులను ఎవరూ మర్చిపోలేరని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పశ్చిమ చంపారన్‌లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. "నవంబర్ 6, 11 తేదీల్లో ఈవీఎం బటన్‌ను ఎంత గట్టిగా నొక్కాలంటే, ఆ మోత ఇటలీలో ప్రతిధ్వనించాలి" అంటూ ఓటర్లకు ఆయన పిలుపునిచ్చారు. 1990లు, 2000ల ప్రారంభంలో రాష్ట్రంలో నేరాలు, అరాచకాలు పెరిగిపోయాయని గుర్తుచేసిన అమిత్ షా, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. లాలూ-రబ్రీ హయాంలోనే రాష్ట్రంలోని అనేక చక్కెర మిల్లులు మూతపడ్డాయని ఆరోపించారు. మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తే, మూతపడిన అన్ని మిల్లులను తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లను లక్ష్యంగా చేసుకుని అమిత్ షా విమర్శలు గుప్పించారు. "ఒక నాయకురాలు తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలని చూస్తుంటే, మరో నాయకుడు తన కొడుకును ముఖ్యమంత్రిని చేయాలని ఆరాటపడుతున్నారు. కానీ ఢిల్లీలో గానీ, పాట్నాలో గానీ కుర్చీలు ఖాళీగా లేవని వారు గుర్తుంచుకోవాలి" అని ఆయన ఎద్దేవా చేశారు.

# ఉపాధికి హామీ లేమి !

## గణనీయంగా తగ్గిన ఉపాధి కల్పన

**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 04( పీపుల్స్ న్యూస్):**47.6శాతం తగ్గిన పనిదినాలు 19.94శాతానికి తగ్గిన కుటుంబాల సంఖ్య తొలగించిన జాబ్‌కార్డుల పునరుద్ధరణలో నిర్లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు పని కల్పించి వారిని ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో రాష్ట్రం వెనుకబడింది. కార్మికుల సంఖ్య పెరిగినా ఉపాధి లేకపోవడంతో నిర్దేశించిన వేతనాన్ని కార్మికులు పొందలేకపోయారు. లిబ్‌టెక్ ఇండియా సంస్థ 2025 ఏప్రిల్ సెప్టెంబర్ వరకు ఉపాధి హామీపై నిర్వహించిన సర్వే ఈ విషయాన్ని తేల్చింది. ప్రభుత్వ నివేదికల ఆధారంగానే తాము ఈ రిపోర్టు తయారు చేసినట్టు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధి పనుల అమలు తీరుపై తాజా గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సగటు పనిదినాల్లో క్షీణత గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేసిన ప్రత్యేక కుటుంబాల సంఖ్య 25.33లక్షల నుంచి 19.94లక్షలకు తగ్గింది. అంటే ప్రతి కుటుంబానికి సగటున 41రోజుల నుంచి 27 రోజులకు పనిదినాలు పడిపోయాయి. ఏప్రిల్ సెప్టెంబర్ మధ్యలో మొత్తం పనిదినాలు 47.6శాతం తగ్గాయి. దేశ వ్యాప్తంగా ఆ తగ్గుదల 10.4శాతం ఉంది అని గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఆదాయం తగ్గటానికి ప్రధాన కారణం పనిదినాలను కల్పించటంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని అర్థమవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలకు పని




కల్పించి వారిని ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం అమలులో రాష్ట్రం వెనకబడటానికి నిర్వహణలో నిర్లక్ష్యం తప్ప మరొకటి కాదని విమర్శలు ఉన్నాయి. వేతన నష్టం..పని దినాలు తగ్గిపోవడం వల్ల ఆదాయాలు పడిపోయి, కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయి. కేంద్రం ప్రకటించిన వేతనం రూ.300 నుంచి రూ.307కు పెరిగినప్పటికీ పనిదినాలు తగ్గటం వల్ల కుటుంబం ఏడాదికి రూ.1,686 మాత్రమే పొందింది. గతేడాది ఉన్న పనిదినాలే కల్పిస్తే..ప్రతి కుటుంబ రూ.3,515 అదనంగా సంపా దించేదని ఉపాధి హామీ కార్మికులు తెలిపారు. ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను తప్పనిసరి చేయటం వల్ల కార్మికులకు ఇబ్బందిగా మారింది. ఇందుకోసం కార్మికుల జాబ్ కార్డుకు ఆధార్ లింకు అవ్వాలి.ఆధార్, జాబ్ కార్డుపై పేరు సరిగ్గా పొంతన కుదరాలి. బ్యాంకు అకౌంట్‌కు ఆధార్ లింక్ కావడం తో పాటు ఎన్‌పీసీఐలో నమోదు కావాలి. వీటిల్లో ఏది లేక పోయినా కార్మికులు ఏబీపీఎస్‌కు అనర్హులుగా మారుతున్నారు .2022-23లో ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం(ఏబీపీఎస్) అమలు సమయంలో 5.1లక్షల జాబ్ కార్డులు తొలగించినట్టు సర్వే వెల్లడించింది. అయితే, అలాంటి తొలగింపు తర్వాత పునరు ద్ధరణ చర్యలు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నది. 2025-26లో తొలగింపులు కొనసాగుతు న్నాయి. కానీ..తొలగించిన వారిని తిరిగి చేర్చుకునే ప్రక్రియ జరగటం లేదు. అత్యధిక తగ్గుదల ఉన్న జిల్లాల్లో మేడ్చల్ మల్కాజిగిరి (-92.8శాతం),జోగులాంబగద్వాల(-72శాతం), కామారెడ్డి ( -68శాతం) నిజామాబాద్(-67శాతం) ఉన్నాయి. ఇది ఆందోళనకలిగించే విషయం.మోస్తరుగా తగ్గిన జిల్లాలను పరిశీలిస్తే..ఆదిలాబాద్(-18శాతం),నల్లగొండ(-24.5శాతం), యాదాద్రి భువనగిరి(-34.3శాతం), సిద్దిపేట(-34.7శాతం)గా ఉన్నాయి. తెలంగాణలో నమోదైన 53లక్షలకు పైగా కార్మికులకు ఈకేవైసీ పూర్తి చేయలేదు. దీంతో వేతనాలు ఆలస్యం కావడం, లేదా నిరాకరించటం చేస్తున్నారు. రాష్ట్రంలో కేవలం 48.5శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తయిందంటే..పరిస్థితి ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతున్నది.సామాజిక తరగతులవారీగా చూసినప్పుడు ఎస్సీ(-48.3శాతం)ఎస్టీ(-41.7 శాతం) ఇతరులు (-49.3శాతం) తగ్గుదల ప్రభావాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్నారు పథకం అమలు చేయడంలోనూ, కార్మికులకు ఉపాధి కల్పించడంలోనూ ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపించింది.

## మల్లంపల్లి కెనాల్ పై ఎన్హెచ్ రహదారి తాత్కాలిక మూసివేత



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (పీపుల్స్ న్యూస్ ):**మల్లంపల్లి మండల సమీపంలోని ఎస్సారె-స్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్) బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రహదారి తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు నేషనల్ హైవే ఏఈ చైతన్య తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల దృష్ట్యా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నందున, ములుగు నుండి హనుమకొండకు వెళ్లే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా, చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని, హనుమకొండ నుండి ములుగుకు వచ్చే భారీ వాహనాలు పరకాల మీదుగా, చిన్న వాహనాలు శ్రీనగర్%-%భూపాల్ నగర్ మీదుగా రావాలని సూచించారు. వాహనదారులు నిర్మాణ పనులకు సహకరించాలని ఏఈ చైతన్య విజ్ఞప్తి చేశారు.

## పాలంపేటలో జడ్పీహెచ్ఎస్ 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడ పోటీలు

### ముఖ్యఅతిథిగా ఎస్ హెచ్ చల్ల రాజు




**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (పీపుల్స్ న్యూస్):**వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని జెడ్పి హెచ్ఎస్ స్కూల్ లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని శ్రీ చల్ల రాజు సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటాపూర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంబించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ముందుకు రావాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. క్రీడా స్ఫూర్తి ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తాము ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ ను కనబర్చాలని, విద్యార్థులకు సూచించాడు.

## లక్ష్మీదేవి పేట పాఠశాలకు డ్యూయల్ డెస్క్ దీనికి ముఖ్యఅతిథిగా ఐదవ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ బి సీతారాం



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (పీపుల్స్ న్యూస్):**స్వచ్ఛంద సంస్థ వారు లక్ష్మీదేవి పేట పాఠశాలకు విద్యార్థుల అవసరాల గురించి మంగళవారం రోజున ఎనిమిదవ తరగతి విద్యార్థులకు డ్యూయల్ డేస్కులు అందించారు పాఠశాల అభివృద్ధికి గత సంవత్సరం నుండి ఏదో ఒక వస్తువు రూపేన అందిస్తున్న జదవపూర్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ హైదరాబాద్ ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ నాగరాజుకు లక్ష్మీదేవి పేట పాఠశాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు ఇట్టి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఐదవ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ బి సీతారాం చేతుల మీదుగా జరిగింది

## రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే.. ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.గుండెకు చక్కని వ్యాయామం..స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.కొవ్వు కరుగుతుంది..స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది.

## ములుగు జిల్లా ప్రజలందరికీ మీసేవ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**డిజిటల్ తెలంగాణలో మీసేవ పాత్ర కీలకం:: ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

**నవంబర్ 4, 2011 రోజున మీసేవ వ్యవస్థ మొదలైంది.**

**మీసేవ ద్వారా ప్రభుత్వాన్ని పౌరులకు మరింత దగ్గర చేశాము.**

**అన్ని డిజిటల్ సేవలు అత్యంత పారదర్శకంగా, సులభతరంగా అందిస్తున్నాము.**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 04(పీపుల్స్ న్యూస్)** :తెలంగాణ మీసేవ అవతరణ దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి మీసేవ ద్వారా దాదాపు 32 డిపార్ట్మెంట్ల నుండి 400లకు పైగా సర్వీసులను డిజిటల్ రూపంలో అందిస్తున్నాము.నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతూ మరింత స్మార్ట్ డిజిటల్ తెలంగాణను నిర్మించడానికి మా వంతు మీసేవ తరుపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నాం.టీబియాప్ ఫోలియో %ఁ% టీబివాలెట్ లాంటి మొబైల్ యాప్ ల ద్వారా మీసేవ సర్వీస్ లను ప్రజల ఇంటి వద్దకే చేర్చాము. ములుగు జిల్లాలో మొత్తం 55 మీసేవ కేంద్రాలు కలవు దీనిద్వారా జిల్లా లోని 174 గ్రామాలకు అన్ని రకాల డీజిల్ సేవలను అందిస్తు న్నాం.ఈ మధ్యకాలంలోనే చాలా కొత్త సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చాము దానిలో ముఖ్యంగా కుల ధృవీకరణ పత్రం పునఃజారీ ఆధార్ నెంబర్ ఉంటే చాలు కేవలం 2 నిమిషాల్లో అందించబడుతుంది గ్యాప్ సర్టిఫికేట్ ఇంతకు ముందు మాన్యువల్ గా తాసిల్దార్ కార్యాలయంలో ఇచ్చేవారు ఇప్పుడు నేరుగా మీ సేవ కేంద్రం ద్వారా అప్లై చేసుకోవచ్చు. నివాసం, ఆదాయం, ఈ బి సి ఈ డబ్ల్యు ఎస్ జి ఎ పి వంటి సర్టిఫికెట్ల ఎప్పుడంటే అప్పుడు ప్రింట్ తీసుకునే అవకాశం.

4. క్రీమీ లేయర్ %ఁ% నాన్ క్రీమీ లేయర్ సర్టిఫికేట్లు
5. మైనారిటీ సర్టిఫికేట్
6. వ్యవసాయేతర మార్కెట్ విలువ సర్టిఫికేట్


విద్యాసంస్థల కోసం లోకల్ క్యాండిడేట్ సర్టిఫికేట్
అడవి జంతువుల దాడిలో మానవ/పశు మరణానికి పరిహారం సేవలు ఆర్ టి ఎ టాక్స్ సర్వీసులు

మీసేవ కేంద్ర నిర్వాహకులకు ఎప్పటికప్పుడు నూతన సర్వీసుల గురించి అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము జిల్లా కలెక్టర్ మీసేవ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి మీసేవ సెంటర్లో సిటిజెన్ చార్టర్, ఫ్లెక్సీస్, నెట్వర్క్ ఫెసిలిటీ, కలర్ కోడింగ్ పరిష్కారం కాల్ సెంటర్, తాసిల్దార్ ఈడీఎం ఫోన్ నెంబర్లు ప్రతి మీ సేవ సెంటర్లో ఉండేలాగా చూడాలని మీసేవ నిర్వాహకులకు ఆదేశాలు ఇస్తున్నాం.ఎప్పటికప్పుడు అన్ని మండలాలలో వరుసగా తనిఖీలు చేసి మీసేవ నిర్వాహకులు ఇలాంటి అవకతవకలు చేయకుండా చూస్తున్నాం.మీ సేవ సెంటర్ కు వచ్చిన ప్రజలకు మీసేవ సర్వీసులు మాత్రమే కాకుండా మిగతా అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందిస్తున్నాం.



## అధిక బరువుతో అవస్థలు పడుతున్నారా..? అయితే ఈ పండ్లను రోజూ తినండి, ఎంతో మేలు జరుగుతుంది..!

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. శరీరంలో అధికంగా చేరిన కొవ్వును కరిగించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. శారీరక శ్రమ లేకపోవడం, గంటల తరబడి ఒకే చోట కూర్చుని పనిచేయడం, వేళకు భోజనం చేయకపోవడం, అతిగా తినడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉండడం వంటివి అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. బరువు అధికంగా ఉన్నవారు కచ్చితంగా తగిన జాగ్రత్తలను పాటించాల్సి ఉంటుంది. రోజూ వ్యాయామం చేయాలి. వేళకు భోజనం చేయాలి. తగినన్ని గంటలపాటు నిద్రించాలి. జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. అలాగే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తింటుండాలి. దీని వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువు తగ్గుతారు.బెర్రీలు, యాపిల్..అధిక బరువు తగ్గేందుకు గాను బెర్రీ పండ్లు ఎంతో దోహదం చేస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను రోజూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతో సహాయం చేస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సైతం బరువు తగ్గేందుకు దోహదం చేస్తాయి. రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదు అని అంటుంటారు. ఆ ప్రకారమే రోజూ ఒక యాపిల్ పండును తింటుంటే శరీరంలోని కొవ్వును కరిగించుకుని అధిక బరువును తగ్గించుకోవచ్చు.



బరువు తగ్గేలా చేయడంలో యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును నియంత్రణలో ఉంచుతుంది.

గ్రేప్ ఫ్రూట్, పుచ్చకాయలు..అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి గ్రేప్ ఫ్రూట్ కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల వీటిని తింటే బరువు తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల మెటబాలిజం సైతం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చువుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ బరువు తగ్గేందుకు సహాయం చేస్తాయి. పుచ్చకాయలు మనకు కేవలం వేసవిలోనే కాదు, ప్రస్తుతం అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల పుచ్చకాయలను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలిగి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తినేలా చేస్తాయి. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది.పియర్స్, కివి, అవకాడో..పియర్స్ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మేలు జరుగుతుంది. ఈ పండ్లు కూడా బరువును తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ పండ్లలోనూ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది. రోజూ ఒక కివి పండును తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. కివి పండ్లను తింటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకోవచ్చు. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. రోజూ ఒక అవకాడోను తింటున్నా కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా బరువు తగ్గేందుకు కూడా దోహదం చేస్తాయి. ఇలా ఆయా రకాల పండ్లను తరచూ తింటుంటే అధిక బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం సుమోటోగా స్వీకరించిన హెచ్ఆర్సీ

**హైదరాబాద్, నవంబర్ 4:** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబసభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్ఆర్సీ) సుమోటోగా కేసును నమోదు చేసింది. మీడియా చానల్స్, పలు పత్రికలలో వచ్చిన కథనాలను ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ




కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. కాగా.సోమవారం) తెల్లవారుజా మున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు



**హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే.అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక చాణక్య స్ట్రాటజీస్ సర్వేలోనూ బీఆర్ఎస్‌దే గెలుపు

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ విజయ ఢంకా మోగించనుందా అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. ఆయా సంస్థలు చేపట్టిన ప్రతి సర్వేలోనూ జూబ్లీహిల్స్ ఓటర్లు గులాబీ పార్టీకి జై కొడుతున్నారు. సర్వేల ప్రకారం ఈసారి బీఆర్ఎస్ గెలిస్తే.. వరుసగా మూడోసారి గెలిచినట్టు. గతంలో జరిగిన 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై మాగంటి గోపీనాథ్ గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపున గెలిచిన మాగంటి గోపీనాథ్.. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో జాయిన్ అయ్యారు.ఇక తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎనిక ఫలితాలపై చాణక్య స్ట్రాటజీస్ పొలిటికల్ సర్వే రిపోర్టును వెల్లడించింది. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి 43 శాతం ఓట్లు పోలయ్యే అవకాశం ఉందని సర్వేలో తేలింది. కాంగ్రెస్ పార్టీకి 38 శాతం, బీజేపీకి 10 శాతం, ఇతరులకు 9 శాతం ఓట్లు పోలయ్యే



అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ పొలిటికల్ సర్వే సంస్థ వెల్లడించింది. మొన్న టికి మొన్న 'కోడ్‌మో-కనెక్టింగ్ డెమోక్రసీ' సంస్థ, 'కేకే సర్వేస్ అండ్ స్ట్రాట జీస్' సంస్థ వేర్వేరుగా నిర్వహించిన సర్వేలో బీఆర్ఎస్‌దే విజయమని తేలింది. మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో 50.5 శాతం మంది ముస్లింలు గులాబీ పార్టీకి పట్టంగట్టినట్టు 'బిలియన్ కనెక్ట్' సర్వేలో తేటతెల్లమైంది. బయటి సర్వేలే కాదు.. కాంగ్రెస్ అంతర్గత సర్వేల్లోనూ.. హస్తం పార్టీ కంటే బీఆర్ఎస్ పార్టీనే జూబ్లీహిల్స్‌లో ముందంజలో ఉన్నట్టు తేలడం గమనార్హం.

## సర్వేలోనూ కారుదే హవా సెటిలర్ల మద్దతు బీఆర్ఎస్‌కే

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది. ఆ స్థాయిలోనే ఎన్నికల ప్రచారం కూడా కొనసాగుతోంది. ఆయా పార్టీలు గెలుపే లక్ష్యంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. అయితే సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోతోంది. ఓటర్లు కూడా బీఆర్ఎస్ వైపే మొగ్గ చూపుతున్నట్లు పలు సర్వేల్లో తేలింది. తాజాగా




హైదరాబాద్‌కు చెందిన ఎస్ఏఎస్ గ్రూపు సర్వేలోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని వెల్లడైంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఏఎస్ గ్రూప్ అధికారికంగా వెల్లడించింది.ఎస్ఏఎస్ గ్రూపు సర్వే వివరాలు ఇలా.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు సర్వే నిర్వహించినట్లు పేర్కొంది. ఎర్రగడ్డలో 760, షేక్‌పేటలో 780, యూసుఫ్‌గూడలో 520, వెంగళ్రావ్ నగర్‌లో 550, బోరబండలో 790, రహమత్ నగర్‌లో 780, శ్రీనగర్ కాలనీలో 510 శాంపిళ్లను సేకరించారు. అంటే మొత్తంగా 4690 శాంపిళ్లను సేకరించి అనాలిసిస్ చేశారు. ఈ శాంపిళ్లను ఓటర్లతో నేరుగా సమావేశమై సేకరించినట్లు సర్వే సంస్థ తెలిపింది.ఇక మహిళా, పురుష ఓటర్లకు సమ ప్రాధాన్యం ఇచ్చామని, వారి వారి అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపింది. ఏజ్ గ్రూప్స్, జెండర్, కులం, మతం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, దినసరి కూలీలు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పారిశ్రామిక రంగంలో ఉన్నవారి నుంచి అభిప్రాయాలను సేకరించి.. ఓటర్ల మనోగతాన్ని విశ్లేషించినట్లు పేర్కొంది. ప్రధానంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుపై ఓటర్లను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను సేకరించి అనాలిసిస్ చేసినట్లు తెలిపింది.

## తులం బంగారం హామీపై పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ భారీ స్థాయిలో ప్రజలకు హామీలు ఇచ్చింది. వీటిల్లో ప్రధాన మైంది. మహిళలకు కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా రూ.లక్ష ఆర్థిక సాయంతో పాటు.. తులం బంగారం కూడా ఇస్తామని ప్రకటించింది. అయితే ఇప్పటి వరకు ఈ హామీ అమలు కాలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ. తులం బంగారం హామీ మీద ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు. తులం బంగారం హామీ మీద పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ.. 'మేం హామీ ఇచ్చే సమయంలో రాష్ట్ర ఆదాయం, ఖర్చుల వివరాల గురించి మాకు తెలియదు. ప్రస్తుతం రాష్ట్ర ఆధాయం గణనీయంగా తగ్గింది. అయినా సరే మేం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలైన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సన్నాలకు బోనస్, రైతు భరోసా, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీతో పాటు 60 వేల ఉద్యోగాలు వంటి కీలకమైన హామీలన్నింటిని నెరవేర్చాము' అని తెలిపారు.'ఇక నాడు మేం ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది... 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చాము.



అలానే కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా తులం బంగారం అంటే.. రెండు సంవత్సరాల క్రితం మేం హామీ ఇచ్చినప్పుడు తులం బంగారం ధర రూ.50 వేలు ఉంటే.. ఇప్పుడది రూ.1.50 లక్షలయ్యింది. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాలి. మేం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.. కానీ కాస్త సమయం పట్టొచ్చు. అలానే కొత్త పెన్షన్లు.. పింఛన్ మొత్తం పెంచడం హామీలను కూడా త్వరలోనే నెరవేరుస్తాము' అని ప్రకటించారు. ఇక ఎన్నికల వేళ ఇచ్చిన పెన్షన్ల పెంపు, మహిళలకు రూ.2500 ఇవ్వాలని తమ ప్రభుత్వం భావించిన ఆర్థిక పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదన్నారు. ఇప్పటికైతే ఈ హామీలను నెరవేర్చలేదని.. కానీ భవిష్యత్తులో ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. తమ ప్రభుత్వం చాలా వరకు హామీలను నెరవేర్చిందని. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని తెలి పారు. అలానే తమ కరీంనగర్‌లో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వలేదన్నారు. ధైర్యం ఉంటే ఈ అంశాలపై చర్చకు రావా లంటూ మంత్రి పొన్నం బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు.

## సీసీఐ 7 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్ల నిబంధన కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్ :** పత్తి కొనుగోలుపై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షలపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎకరానికి కేవలం ఏడు క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేయాలంటూ సీసీఐ విధించిన అసంబద్ధ నిబంధనను కేంద్రం తక్షణమే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి తుమ్మల.. కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు, సీసీఐ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) లలిత్ కుమార్ గుప్తాకు లేఖలు రాశారు. రైతులకు మద్దతుగా నిలుస్తూ.. ప్రస్తుతం 8-12 శాతం ఉన్న తేమ శాతాన్ని కనీసం 20 శాతం వరకు ఉన్నా కూడా కొనుగోలు చేయాలని ఆయన లేఖలో విజ్ఞప్తి చేశారు.కేంద్రం అనుసరిస్తున్న కొన్ని విధానాలపై మంత్రి తుమ్మల తన లేఖలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గి పత్తి దిగుమతి సుంకా లను ఎత్తివేయడం వల్ల దేశీయ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కేంద్రం అసంబద్ధమైన ఆంక్షలు విధించి రైతుల ను మరింత ఇబ్బందులకు గురిచేయడం



సరికాదని అన్నారు. రాష్ట్రంలో ఎకరానికి సగటున 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుంటే, ఒక్కో రైతు నుంచి కేవలం 7 క్వింటాళ్లకు మించి కొనవద్దని కొనుగోలు కేంద్రాల అధికారులను సీసీఐ ఆదేశించడటం సరైంది కాదన్నారు. కిసాన్ కపాస్ యాప్‌లో నమోదు, జిన్నింగ్ మిల్లులను ఎల్1, ఎల్2లుగా విభజించడం, తేమ శాతాన్ని 8-12కు పరిమితం చేయటం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ సీజన్‌లో ఇప్పటికే సీసీఐ కొన్ని కేంద్రాలలో ఒక్కో రైతు నుంచి ఎకరానికి 12 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసిందని. ఇప్పుడు ఒక్కసారిగా 7 క్వింటాళ్ల కంటే ఎక్కువ కొనవద్దనడం దారుణమ ని మంత్రి లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లుల యజమానులు కూడా సీసీఐ ఆంక్షలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లర్ల, వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి సోమవారం మంత్రి తుమ్మలను కలిసి ఒక లేఖ అందజేశారు. సీసీఐ అమలు చేస్తున్న ఈ అసంబద్ధమైన ఆంక్షల ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని లేని పక్షంలో నవం బర్ 7 నుంచి రాష్ట్రంలో పత్తి కొనుగోలు కార్యకలాపాలను నిరవ ధికంగా నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ సమస్యపై తక్షణమే జోక్యం చేసుకుని రైతులతో పాటు జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రికి ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదు

**హనుమకొండ చౌరస్తా :** రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించి విద్యార్థుల భవిష్యత్తును అంధ కారం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. గతంలో విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ చేపట్టి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి రూ.1200 కోట్ల



బకాయిలు విడుదల చేస్తామని ప్రకటించి మాట తప్పడంతో విద్యాసంస్థలను యాజమాన్యాలు మూసివేశాయని అన్నారు.ముఖ్యమంత్రికి ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మంచి పద్ధతి కాదని, అనేకమంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యాసంస్థల యాజమాన్యాలను చర్చలకు పిలిచి ఫీజు రీయింబర్స్??మెంట్ చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 04:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటుంది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగుతామంటూ పలు దఫాలుగా ప్రకటనలు చేస్తున్నాయి. అలాంటి వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది.స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది.అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. అయితే మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక




అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో క్లియర్ కట్‌గా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తోంది.అలా పలు దఫాలుగా నగదు చెల్లిస్తున్నాయి. అయితే కొన్ని సమయాల్లో నగదు చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వ వ్యవహారశైలిపై యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో కాలేజీల యాజమాన్యం రంగంలోకి దిగి బంద్ అంటూ ప్రకటనలు చేస్తున్నాయి. ఈ తరహా ఘటనలు పునరావృతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి కీలక సూచనలు చేయాలంటూ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎస్ఎల్‌బీసీపై రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలు

**హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్‌కు నీటి విలువ, నోటి విలువ తెలియదు అని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ అపాయింట్‌మె ంట్ ఇవ్వలేదని ఒకరు, పదవి ఇవ్వలేదని ఒకరు విష ప్రచారం చేశారు. కేసీఆర్‌ను పనికట్టుకు నిస్వయం ప్రకటిత



మేధావులు బద్నాం చేశారు. ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తిట్టారు. నీళ్ల మంత్రికి నల్గొండ తప్ప ఏం తెలియదు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. 1982లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ నంబర్ 306 ద్వారా శ్రీశైలం జలాలపై సర్వే చేయాలని చెప్పింది. 1994లోనే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. 2014 వరకు ఎందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్‌ను తిట్టడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుగా లేదా..? కుడి కాలువ టన్నెల్ జీఓ 110 ద్వారా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ నీళ్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బయటకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు, రాష్ట్రం పరువు తీస్తున్నారు. పాలమూరు %-% రంగారెడ్డిపై 190 కేసులు వేశారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

బుధవారం, నవంబర్ 05, 2025



# ఆ అర్హత జగన్‌కు లేదు: మంత్రి సవిత




**అమరావతి, నవంబర్ 4:** మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్ మోహన్ రెడ్డి మొంథా తుఫాను బాధితులను పరామర్శించే అర్హత లేదని మంత్రి ఎస్ సవిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తుఫాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపుతన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు. తుఫాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండిపడ్డారు. రైతులను అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఆదుకున్న పార్టీ టీడీపీ, కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.జగన్ అధికారంలో ఉండగా అమరావతి రైతులను ముప్పుతిప్పలు పెట్టారని... ఇప్పుడు రైతుల పరామర్శ అంటారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయంలో కేంద్రం ఇచ్చే సాయంతో కలుపుకుని ఏడాదికి ఇచ్చింది రైతుభరోసాగా రూ.13,500 మాత్రమే అని చెప్పుకొచ్చారు. కానీ కూటమి సర్కార్ ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తోందని... రైతుల సంక్షేమం చూస్తోందని తెలిపారు. రైతు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా జగన్ సర్కార్ ఎగవేస్తే వాటిని కూటమి తీర్చిందని చెప్పారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఉల్లి రైతుల సమస్యలని ఏపీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**కడప, నవంబరు4 :** ఉల్లి రైతుల సమస్యలని ఏపీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. 17 వేల ఎకరాల్లో ఉల్లి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. కడప కలెక్టర్ శ్రీధర్‌ని ఇవాళ (మంగళవారం) కలిశారు ఎంపీ అవినాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కలెక్టర్‌ని కలిసి ఉల్లి రైతుల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరానని చెప్పుకొచ్చారు. అక్టోబరులో కూడా ఈ విషయంపై కలెక్టర్ శ్రీధర్‌ని కలిశానని గుర్తుచేశారు అవినాశ్ రెడ్డి.ఆ జీవో రాలేదు.హెక్టార్‌కు రూ.50 వేల మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉల్లి రైతుల కోసం తక్షణం చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం గతంలో చెప్పినా ఇప్పటిదాకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో కలెక్టర్‌ని కలిసినప్పుడు ఉల్లి రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నెల రోజులు అయినా సంబంధిత జీవో కూడా రాలేదని... సీఎం దగ్గర ఫైల్ ఉందని కలెక్టర్ శ్రీధర్ చెబుతున్నారని తెలిపారు. రెండు వారాల్లో రైతులను ఆదుకోకపోతే ఆందోళన చేపడతామని చెప్పుకొచ్చారు అవినాశ్ రెడ్డి.ఫసల్ బీమాని వెంటనే చెల్లించాలి.ఫసల్ బీమాలో రైతుల కోసం రూ.173 కోట్లు వచ్చాయని కలెక్టర్ శ్రీధర్ చెబుతున్నారని అన్నారు. ఫసల్ బీమా పైసలని రైతులు ఎవరికీ ఇస్తున్నారో వివరాలు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. 2024 ఖరీఫ్ వరకు పెండింగ్‌లో ఉన్న ఫసల్ బీమాని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అన్ని రకాల పంటలు నీట మునిగాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే విధానం అమలు చేయాలని కోరారు అవినాశ్ రెడ్డి.ధాన్యం కొనుగోలు చేయాలి.'ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం అక్టోబరు 27వ తేదీ నుంచే ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిందని.. అయినా ఇప్పటి దాకా ఎందుకు కొనుగోలు చేయలేదు. కడప జిల్లాలో 17 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఏపీ సర్కార్ చెప్పింది. తక్షణం ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి. గత ప్రభుత్వంలో మూడు వారాల్లో దిగుబడి చేతికి వచ్చే పంటలపై గిట్టుబాటు ధర ప్రకటించేవారు. కానీ ఈ ప్రభుత్వంలో ఎలాంటి విధానం లేదు. గతంలో దళారులు కూడా ప్రభుత్వం ప్రకటించిన ధరకే ధాన్యం కొనుగోలు చేసేవారు. గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం వల్ల తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని ఎంపీ అవినాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పాయం సంచలన కామెంట్స్ ఉడత ఊపులకు భయపడేది లేదు



**మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం):** మాజీ ఎమ్మెల్యే రేగా కాం తారావు చేస్తున్న ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ నాయకు లుగానీ కార్యకర్తలు కానీ భయపడే పరిస్థితులు లేవని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులో 100 కోట్ల బేరసారాలు ఆడి అడ్డంగా దొరికిన తెలంగాణ ద్రోహి రేగా అని, ఆయనకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కార్యాలయానికి సంబంధించిన చరిత్రను వివరించారు. స్థలం దానంగా ఇచ్చినప్పటి నుంచి భూమి పూజ, ప్రారంభోత్సవంతో పాటు ఇంటి పన్నుల వివరాలు అందరికీ తెలుసని, వాటి రశీదులు, కరెంటు బిల్లులు, అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని తెలిపారు. 2009లో రెడిమెడ్‌గా వచ్చిన నాయకుడు రేగాకు నియోజకవర్గ దిక్కులు కూడా తెలియవని, నా డు అతడిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ గెలిపిస్తే బేరసారాలు చేసి పార్టీ ఫిరాయించిన సంగతి అందరికీ తెలుసునన్నారు. ఆయన పార్టీ మారుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శక్తితో కట్టుకున్న భవనాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు.

# జగన్ కాన్వాయ్ ఢీ పలువురికి గాయాలు



**కృష్ణా:** పెనమలూరు నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ కాన్వాయ్ అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద కాన్వాయ్ వాహనాలు ఒక దాని కొకటి ఢీకొన్నాయి. దీంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ మేరకు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి. వాహనాలు నిలిచిపోయాయి. ఎంత మ్మొర పెట్టుకుంటున్నా వినకుండా. జగన్ కాన్వాయ్ ఇష్టం వచ్చినట్లు ముందుకు సాగిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నేతల అత్యుత్సాహం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు.పోలీసుల నిబంధనలను వైసీపీ నేతలు ఉల్లంఘిస్తున్నారు. డీజే ఏర్పాటు చేయగా. అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని పార్టీ నేతలకు పోలీసులు సూచించారు. అయితే గతంలో కూడా.. మాజీ సీఎం జగన్ పర్యటనలో ఇలాంటి వివాదాలు చోటుచేసుకున్నాయి. సత్తెనపల్లి పర్యటనలో భాగంగా ఓ వ్యక్తి కారు కిందపడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వెంగళాయపాళెం గ్రామానికి చెందిన 50 ఏళ్ల చీలి సింగయ్య జగన్ కారు కిందపడి ప్రాణాలు విడిచారు. అలాగే.. అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటనలో కూడా వివాదం చోటుచేసుకుంది. జగన్ హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్నారు. ఆయన చూడడానికి వందలాది వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ వద్దకు దూసుకొచ్చారు. జనాలను పోలీసు సిబ్బంది నియంత్రించలేకపోయ్యారు. దీంతో జనం తాకిడితో హెలికాప్టర్ విండ్ షీల్డ్(అద్దాలు) ధ్వంసమైయ్యా యి.అయితే మాజీ సీఎం జగన్ పర్యటనలో.. ఘోరాలు, నేరాలు జరుగుతున్న ఆయన మాత్రం పర్యటనలు మానడం లేదు. పర్యటనల పేరుతో.. వైసీపీ కార్యకర్తల, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి గురించి ఏమాత్రం శ్రద్ధ చూప కుండా. తన ఇష్టారాజ్యంగా పర్యటనలు చేస్తూ.. జగన్ ప్రమా దాలకు కారణమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యట న సమయంలో. పోలీసుల, అధికారుల నిబంధనలను పట్టించుకోకుండా. పర్యటనలు కొనసాగిస్తున్నారని మండిపడుతున్నారు.

# ప్రముఖులను విచారించండి




**కడప:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాలన్న సునీత పిటిషన్‌పై ప్రత్యేక కోర్టులో విచారణ జరగగా, ఏ2 నిందితుడు సునీల్ యాదవ్ తన కౌంటర్‌ను దాఖలు చేశాడు. కౌంటర్‌లో సునీల్ యాదవ్ పలు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. దర్యాప్తు కొనసాగించాలన్న సునీత పిటిషన్‌కు మద్దతు తెలిపారు. వివేకా కేసులో సంచలన అంశాలు వెలుగులోకి రావాలని, అనేకమంది ప్రముఖులను విచారించాల్సిన అవసరం ఉందని సునీల్ పేర్కొన్నాడు.కాగా, తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. నిందితులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే, సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తన వినతిని తిరస్కరించాలని నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి న్యాయస్థానంలో ఇటీవల కౌంటర్ దాఖలు చేశారు. అయితే.. తాజాగా, సునీత రెడ్డి వేసిన పిటిషన్‌పై తనకు అభ్యంతరం లేదని సునీల్ ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కల్పిత వీడియోలపై హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు



**అమరావతి, నవంబర్ 4:** తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత (మంగళవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు.ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు.కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్లు వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# గిరిజన ప్రాంతాల మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు



**అమరావతి, నవంబరు4 :** గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. గిరిజన మహిళలు రక్తహీనతకి గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపామని పేర్కొన్నారు. సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న వారి కోసం విశాఖపట్నం కేజీహెచ్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాలింతలు, గర్భవతులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. (మంగళవారం) వెలగపూడిలో నిసచివాలయంలో మీడి యాతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు.గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఈ ఏడాది తమ ప్రభుత్వం రూ.113 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. 30 గురుకుల పాఠశాలలు, 83 ఆశ్రమ పాఠశాలల్లో ఈ నిధులతో మౌలిక వసతులు కల్పించామని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.155 కోట్లు మంజూరు చేశామని చెప్పుకొచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఈఎంఆర్ఎస్‌లతో కలిపి 199 గురుకుల పాఠశాలలు, 558 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 2012 టాయిలెట్స్ మంజూరు చేశామని తెలిపారు. ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం ట్రైకార్ లోన్స్ ఇవ్వలేదని.. అయితే, తమ ప్రభుత్వం రూ.24 కోట్లతో గోకులాలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు స్వయం ఉపాధి ఉంటుందని నొక్కిచెప్పారు. ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని ఉద్ఘాటించారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. పాడిపరిశ్రమ, పాల పరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయుల పోస్టులని వెంటనే భర్తీ చేశామని తెలిపారు. పార్వతీపురం, మన్యం జిల్లాల్లో 150 మంది విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ కోచింగ్ ఇస్తున్నామని అన్నారు. గతంలో గిరిజన ప్రాంతాల్లో భూములు పొందేందుకు గిరిజన యువతులను పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసేవారని... అటువంటి సంఘటనలు జరుగకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.

# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం గోవాలో నకిలీ మద్యం డంప్





**విజయవాడ:** నకిలీ మద్యం కేసు రోజుకో మలుపు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోవాలో నకిలీ మద్యం కేంద్రాన్ని గుర్తించినట్లు సిట్ అధికారులు తెలిపారు. వైసీపీ హయాంలో జనార్ధన్?రావుతో కలిసి కేరళకు చెందిన జినేష్ అనే వ్యక్తి గోవాలో కల్తీ లిక్కర్ డంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సౌత్ గోవా, నార్త్ గోవా, పనాజీ, మార్గావ్?లో కల్తీ లిక్కర్ విక్రయాలు జరిపినట్లు చెప్పారు. మరోవైపు నకిలీ మద్యం కేసు దర్యాప్తులో పలువురి పాత్రపై ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి.దీంతో నిందితుల జాబితా పెరుగుతోంది. ప్రస్తుతం నిందితుల సంఖ్య 23కు చేరింది. వీరిని విచారించి, అరెస్టు చేసేందుకు ఎక్సైజ్, సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. నిందితులు అద్దేపల్లి జనార్ధన్‌రావు, జగన్మోహన్‌రావులకు వీరు పలురకాలుగా సాయం చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.జోగి రమేష్, జనార్ధన్‌రావుల మధ్య సాగిన వాట్సప్ సంభాషణలు, అద్దేపల్లి సోదరులు జోగి రమేష్‌తో కలిసి ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జోగి రమేష్ మంత్రిగా ఉన్నప్పుడే నకిలీ మద్యం తయారీని చేపట్టినట్లు విచారణలో ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావు వెల్లడించారు. రూ.3 కోట్ల ఆర్థిక సాయం చేస్తానని, ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసుకోవచ్చని ఆశ పెట్టినట్లు చెప్పారు. మాజీ మంత్రి ప్రోద్బలంతోనే తయారీని చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి వీడియో, స్టేట్‌మెంట్లను ఇప్పటికే సిట్.. కోర్టుకు సమర్పించింది. ఈ నేపథ్యంలో జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిలో భాగంగా విచారణ చేపట్టిన సిట్ అధికారులు గోవాలో కల్తీ లిక్కర్ డంప్‌ను గుర్తించారు.

# తిరువూరు వివాదాలపై టీడీపీ హై కమాండ్ దృష్టి



**అమరావతి, నవంబరు4:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావువిజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ల మధ్య నెలకొన్న వివాదంపై తెలుగుదేశం పార్టీ హై కమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఇద్దరు నేతలని పిలిపించి మాట్లాడింది. ఈ సందర్భంగా ఇద్దరు నేతలకి టీడీపీ హై కమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇద్దరి నేతల మధ్య అసలు వివాదం ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. దాదాపు నాలుగు గంటలసేపు క్రమశిక్షణ కమిటీ ముందు వివరణ ఇచ్చారు ఎమ్మెల్యే కొలికిపూడి. తిరువూరులో చోటు చేసుకున్న పరిణామాలపై క్రమశిక్షణ కమిటీ ముందు ఒక నివేదిక రూపంలో కొలికిపూడి వివరణ ఇచ్చారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి కొలికిపూడి శ్రీనివాసరావు వెళ్లిపోయారు.టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు కేశినేని శివనాథ్ వివరణ.అలాగే, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కూడా టీడీపీ క్రమశిక్షణ కమిటీ మాట్లాడింది. ఈ క్రమంలోనే కేశినేని శివనాథ్ కూడా తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. ఏ సమస్య ఉన్నా హైకమాండ్‌కి తెలియజేయాలని కేశినేని శివనాథ్‌ని ఆదేశించింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. మరో వైపు. నెల్లూరు జిల్లా కావలి రాజకీయాలపై టీడీపీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని%౯% గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినప్పుడు వారికి ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపిం చారు.ఈ క్రమంలోనే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి టీడీపీ అధిష్టానం నుంచి పిలుపువచ్చింది. ఎమ్మెల్యేపై స్థానిక టీడీపీ నేతల ఫిర్యాదుల మేరకు హై కమాండ్ పిలిచినట్లు తెలుస్తో ంది. ఇటీవల కావలిలో జరిగిన పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుతో కావలి ఎమ్మెల్యే భేటీ అయ్యారు. కావలి టీడీపీలో చోటు చేసుకున్న పరిణామాలను అడిగి పల్లా శ్రీనివాసరావు తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన సుబ్బనాయుడుతో తనకు విభేదాలేవని పల్లా శ్రీనివాసరావుకు స్పష్టం చేశారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

# 160 సీట్లకు పైగా గెలుస్తాం అమిత్‌షా స్పష్టీకరణ



**దర్భంగా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఘనవిజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. అధికార ఎన్డీయే 160కి పైగా సీట్లలో గెలుస్తుందని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలో తుదుపరి ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇక్కడ నితీష్ కుమార్ సీఎం అని, అక్కడ నరేంద్ర మోదీ ప్రధాని అని, సీఎం సీటు కానీ పీఎం సీటు కానీ ఖాళీగా లేదని మంగళవారంనాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో అమిత్‌షా తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వ్యక్తిగత దాడికి పాల్పడుతున్నారని అమిత్‌షా విమర్శించారు. ఓట్ల కోసం మోదీ భరతనాట్యం చేయడానికి కూడా సిద్ధమేనని రాహుల్ మాట్లాడ టం, పెళ్లి వేడుకలకు మోదీ ప్రచారం చేస్తున్నట్టు ఉందంటూ ఖర్గే వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. కాంగ్రెస్ నిరాశానిస్పృలతో ఉందనడానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రజలకు చేరువకాలేదని, మోదీ కూడా అలాగే ఉండాలని కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు. మోదీ ఎందుకు ప్రచారం చేయకూడదని ప్రశ్నించారు. ఎన్నికలంటేనే ప్రజాస్వామ్య పండుగ అని, ప్రజలకు చేరువకావడం నాయకుడి కర్తవ్యమని చెప్పారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నేతలకు పరిపాటిగా మారిందని, ఇలా చేసిన ప్రతిసారి బీజేపీకి ప్రజలు ఘనవిజయం కట్టబెట్టారని, ఈసారి కూడా అదే జరుగుతుందని, కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదని అన్నారు.ఎస్ఐఆర్‌పై.ఎస్ఐఆర్ ఒక్క ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోనే జరగడం లేదని, దశలవారిగా జరుగుతోందని అమిత్‌షా అన్నారు. 1955 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ 11 సార్లు జరిగిందని చెప్పారు. బిహార్ ఓటర్ల జాబితాలో 65 లక్షల మంది ఓటర్లను తొలగించడంపై అడిగినప్పుడు, అనర్హులను ఈసీ గుర్తిస్తుందని, తాము కాదని చెప్పారు. 18 ఏళ్ళు, ఆపైబడిన ఓటర్లను మాత్రమే నమోదు చేయడం ఈసీ బాధ్యత అని అన్నారు.సంక్షేమ పథకాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే చేపడుతున్నారనే విమర్శలపై స్పందిస్తూ, కుల, మత ప్రసక్తి లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు ఎన్డీయే కట్టుబడి ఉందని చెప్పారు. మహిళలు, యువకులు, రైతులు కుల ఫార్ములాలోకి రారని, అది సామాజిక ఫార్ములా అని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతుల వారు, రైతులు, పేద కూడా ఇందువల్ల లబ్ధి పొందుతున్నారని, కులమనేది ప్రాతిపదిక కాదని, సమ్మిళిత జాతీయాభివృద్ధి ప్రాతిపదిక అని వివరించారు.

# సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడింది



**బెంగళూరు:** కేవలం సబ్సిడీలకోసం సినిమా తీయవద్దని, ఇటీవల సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడిందని, మంచి సినిమాలు తీసి రాయితీ పొందాలని సీఎం సిద్ధరామయ్యపిలుపునిచ్చారు. ఇకపై ప్రతి ఏడాది సినిమా పురస్కారాలు ఇస్తామన్నారు. మైసూరులో సోమవారం ఏర్పాటైన 2018, 2019 వార్షిక రాష్ట్ర సినిమా పురస్కారాలు ప్రదానం చేశారు. సీఎం మాట్లాడుతూ కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ వెండితెరపైన మాత్రమే కాక నిజజీవితంలోనూ విలువలు పాటించారన్నారు. ఈ కారణంగానే నేటికీ ఆయన ప్రజల హృదయాలలో ఉన్నారన్నారు. సినిమా అత్యంత ప్రభావమైన మాధ్యమమని సమాజంపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. ఈ కారణంగా సినిమాతారలు తెరపై మాత్రమే కాకుండా నిజజీవితంలోనూ అంతే విలువలతో ఉండాలని అభిలషించారు. సమాజాన్ని తీర్చేటటువంటి సినిమాలు ఎక్కువగా రావాలన్నారు. తమ ప్రభుత్వం కన్నడ సినిమా రంగానికి ఆరోగ్యకరమైన ప్రగతికి మద్దతు ఇస్తోందన్నా రు. మంచి సినిమాలు తీసి ప్రజలు మెచ్చేలా ఉండాలని తద్వారా రాయితీ ఇచ్చినదానికి సార్థకత లభిస్తుందన్నారు. బకాయిపడ్డ అన్ని సంవత్సరాల సబ్సిడీని ఒకేసారి విడుదల చేస్తామన్నారు. మైసూరులో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఫిలింసిటీ రూపొంది ంచేందుకు 160 ఎకరాల స్థలాన్ని సమాచా రశాఖకు అప్పగించామన్నారు. రెండు నెలల్లో చట్టప్రక్రియ పూర్తి చేసి ఫిలింసిటీ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఆయా సంవత్సరాలలో సినిమా పురస్కా రాలు ఇవ్వకపోవడంతో 2018 నుంచి పురస్కారాల ప్రదానం సాధ్యం కాలేదన్నారు. ఇకపై ఇలా పొరపాట్లు జరగకు ండా ప్రతి ఏటా పురస్కారాలు ఇస్తామన్నారు. ఏ సంవత్సరం అవార్డులను మరుసటి ఏడాది ఇవ్వడం మాత్రమే అర్థపూర్ణం అవుతుంద న్నారు. గతంలో సినిమాల సంఖ్య తక్కువగా ఉండేదని, తానుకూడా చూసినవాటినే చూసేవా డినన్నారు. ఇప్పుడు లెక్కకు మిక్కిలి సినిమాలు వస్తున్నాయని, అయితే సామాజిక స్పృహ, నాణ్యత తక్కువగా ఉన్నాయని అందుకే సినిమాలు చూసేది తగ్గిం చానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహదేవప్ప పాల్గొన్నారు.

# నీతీశ్ ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోంది




**బిహార్ :**నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. యువత ప్రశ్నించకుండా ఉండేందుకు సోషల్ మీడియా రీల్స్ మోజులో ముంచాలని ప్రధాని నరేంద్ర మోదీ చూస్తున్నారని ఆక్షేపించారు. ఔరంగబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. బిహార్‌లో పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల సంపన్నుల విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని ఆరోపించారు. బిహార్‌లో ఎన్డీఏ గెలవదని తెలిసి మోదీ, అమిత్ షా ఓటు చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపించారు. బిహార్ లో ఇండియా కూటమి గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి సంబంధిత సమస్యల గురించి యువత ప్రశ్నలు లేవనెత్తకుండా ఉండటానికి, సోషల్ మీడియాలో రీల్స్ తయారు చేయడంలో బిజీగా ఉండాలని మోదీ కోరుకుంటున్నట్లు రాహుల్ ఆరోపించారు. యువతలో సోషల్? మీడియా వ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వారు రీల్స్, , తయారీకి బానిస కావాలని కోరుకుంటున్నారన్నారని విమర్శించారు. బిహార్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలవదని మోదీకి, అమిత్ షాకు తెలుసు. ఓట్లను దొంగిలించడం, వారు గెలవడానికి ఒకే ఒక మార్గం. 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'. వారు మహారాష్ట్ర, హరియాణాలో ఓట్లను దొంగిలించారు. లోక్‌సభ ఎన్నికలనూ దొంగిలించారు. ఇప్పుడు బిహార్‌లో ఓట్ల చోరీకి ప్రయత్నిస్తున్నారు. కానీ బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు. వారి నుంచి ఓట్లను ఎవరూ దొంగిలించలేరు.ు రాహుల్‌గాంధీ, లోక్‌సభ ప్రతిపక్షనేతబిహార్ యువతను దేశ కార్మిక శక్తిగా మార్చారు!"గత 20 సంవత్సరా లుగా నీతీశ్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు కానీ అది అభివృద్ధి చెందడం లేదు. నేను భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో పర్యటిస్తున్నాను. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్, అసోం, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ఇలా నేను ఎక్కడికి వెళ్ళినా, బిహార్ యువతను నేను గమనిస్తున్నాను. మీరందరూ కష్టపడి పనిచేస్తారు. భారీ భవనాలు, మౌలిక సదుపాయాలు, వంతెనలు, సొరంగాలు వాటిని ఎవరు నిర్మిచేంది బిహార్ యువతే. నీతీశ్ మిమ్మల్ని దేశ కార్మిక శక్తిగా మార్చారు. మీరు ఎక్కడికి వెళ్ళినా కార్మికులుగా పనిచేయాలి. మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా? మీ జీవితాంతం శ్రమతో గడపాలనుకుంటున్నారా" అని రాహుల్ యువతను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేద రైతుల నుంచి భూమిని లాక్కొని అదానీకి ఎకరానికి రూపాయి ధరకు ఇచ్చినట్లు రాహుల్ ఆరోపించారు. 'బిహార్‌లో ఫ్యాక్టరీ నిర్మించడానికి భూమి అందుబాటులో ఉండదు, కానీ అదానీకి ఇవ్వడానికి మాత్రం ఉందా' అని రాహుల్ మండిపడ్డారు.

# గెలిస్తే మహిళలకు ఏటా రూ.30వేల సాయం



**బిహార్ :**తొలి విడత పోలింగ్‌కు 2 రోజుల ముందు బిహార్‌లోని విపక్ష 'మహా గఠ్‌బంధన్' కూటమి సీఎం అభ్యర్థి, ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ సంచలన ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ఏటా రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు. వచ్చే సంవత్సరం మకర సంక్రాంతి రోజున (జనవరి 14న) 'మై బహిన్ యోజన' ద్వారా మహిళలకు రూ.30వేలను అందిస్తామని తెలిపారు. మంగళవారం పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వి యాదవ్ ఈ వివరాలను చెప్పారు. మరోవైపు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ద్వారా సొంత వ్యాపారాలు చేసుకునేందుకు కోటి మందికిపైగా మహిళలకు రూ.10వేల ఆర్థికసాయం చేస్తామని ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. దీనికి కౌంటర్‌గానే మహిళలకు ఏటా రూ.30వేల సాయాన్ని అందించే హామీని తేజస్వి ఇచ్చినట్లు తెలుస్తోంది.రైతులు, ప్రభుత్వ ఉద్యోగులకు కీలక హామీలుప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ మరిన్ని కీలక హామీలు కూడా ఇచ్చారు. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కు అదనంగా, క్వింటాలు వరి ధాన్యానికి రూ.300 చొప్పున, క్వింటాలు గోధుమలకు రూ.400 చొప్పున రైతులకు బోనస్‌గా చెల్లిస్తామన్నారు. పంట సాగు కోసం రైతులకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. పోలీసులు, ఆరోగ్య కార్యకర్తలు, టీచర్లు సహా ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ హోం క్యాడర్‌కు 70 కి.మీ లోపు ఏరియాలోనే బదిలీలు జరిగేలా చూస్తామని తేజస్వి చెప్పారు. ఈవిషయాన్ని తమ మేనిఫెస్టోలో కూడా ప్రస్తావించామని గుర్తు చేశారు.నవంబరు 18న ప్రమాణ స్వీకారం చేస్తాం'మేం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేస్తున్నాం. తొలి విడత ఎన్నికల ప్రచారానికి ఇదే చివరి రోజు. ఎక్కడ చూసినా ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఈసారి తప్పకుండా ప్రభుత్వం మారుతుంది. గత 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లకు ఓటమి తప్పదు. ఈ ఎన్నికల్లో మేం గెలవబోతున్నాం. బిహార్ ప్రజలు గెలవబోతున్నారు. నవంబరు 18న మేం ప్రమాణ స్వీకారం చేస్తాం' అని తేజస్వి వ్యాఖ్యాని ంచారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నవంబరు 6న, రెండో విడత పోలింగ్ నవంబరు 11న జరగనున్నాయి.ఫలితాలు నవంబరు 14న విడుదల అవుతాయి.

# ప్రపంచాన్ని 150 సార్లు పేల్చగల అణ్వస్త్రాలు ఉన్నాయి



**న్యూయార్క్:** అణ్వాయుధ పరీక్షలు చేపట్టేందుకు జారీ చేసిన ఆదేశాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయని, ఈ ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేంతగా ఆయుధాలు ఉన్నట్లు ఆయన అన్నారు. అయితే వాటిని యాక్టివ్ ట్రయల్స్ ద్వారా మెంటేన్ చేయాల్సి ఉందన్నారు. సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఎందుకు అణ్వాయుధ పరీక్షలకు ఆదేశాలు జారీ చేశారని అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ రకంగా బదులిచ్చారు. ఆ అణ్వాయుధాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవాలని, ఇతర దేశాల తరహాలో తాము కూడా న్యూక్లియర్ వెపన్స్ పరీక్షిస్తామని, ప్రస్తుతం తాము మాత్రమే టెస్ట్ చేయడం లేదని, పరీక్షలు చేపట్టని దేశాల జాబితాలో తాము ఉండడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అమెరికా చివరిసారి 1992లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఒకవేళ మళ్లీ పరీక్షలు నిర్వహించాలంటే, వందల మిలియన్ల డాలర్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్లో నిజమైన న్యూక్లియర్ పరీక్షలు ఉండవని ఎనర్జీ మంత్రి క్రిస్ రైట్ క్లారిటీ ఇచ్చారు. వాటిని నాన్ క్రిటికల్ పరీక్షలుగా పిలుస్తున్నట్లు చెప్పారు. రష్యా, చైనా దేశాలు సీక్రెట్‌గా అణు పరీక్షలు చేపడుతున్నట్లు ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. కానీ ఆ రెండు దేశాలు తమ చివరి అణు పరీక్షలను 1990 దశకంలోనే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన బురవెస్నిక్ క్రూయిజ్ క్షిపణి, పోసిడాన్ టార్పిడో పరీక్షల్లో అణ్వాయుధం వాడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. ఒకవేళ ఇతర దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తే దాని ఆధారంగా తాము చేపడుతామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

# బంగ్లా ప్రభుత్వ సంచలన నిర్ణయం పాఠశాలల్లో ఆ టీచర్ల నియామకాలు బంద్




**బంగ్లాదేశ్ :**ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడి పాఠశాలల్లో మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేస్తున్నట్లు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లను నియమించాలని అక్కడి విద్యా మంత్రిత్వశాఖ ఇటీవల నిర్ణయం తీసుకుంది. అయితే ఈ చర్యలను ఇస్లాం వ్యతిరేక అజెండాగా అభివర్ణించిన కొందరు ఛాందసవాదులు యూనస్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా సృష్టించిన మ్యూజిక్, పీఈటీ ఉపాధ్యాయుల పోస్టులను రద్దు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ విద్యాశాఖ అధికారి మసూద్ అక్తర్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులను రద్దు చేయడానికి గల కారణాలను మీడియా ప్రశ్నించింది. ఆయన మాత్రం సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. బంగ్లాదేశ్ లో అక్కడి ఇస్లాం ఛాందసవాదుల చర్యలస్థానిక మీడియా వర్గాలు పలు కథనాలను వెల్లడించాయి. యూనస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో ప్రభుత్వ నిర్ణయా ల్లో ఈ ఛాందసవాదుల జోక్యం పెరిగిపోతోందని తెలిపాయి. ప్రభుత్వ నిర్వహణలోని ప్రాథమిక పాఠశాలల్లో కేవలం మతపరమైన టీచర్లనే నియమించాలని.. మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించింది.తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వీధుల్లోకి వచ్చి నిరసన చేపడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల బంగ్లాలో మహిళలకు సమాన హక్కుల కోసం చేసిన సిఫార్సులను కూడా ఇస్లామిస్ట్ గ్రూప్ హెఫాజత్-ఎ-ఇస్లాం అనే సంస్థ తీవ్రంగా ఖండించింది. దానికి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహించింది. బంగ్లాదేశ్ కూడా ఆఫ్ఘనిస్థాన్ తరహాలో మహిళల పట్ల వివక్షత చూపే దిశగా అడుగులు వేస్తుందని అక్కడి మీడియా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# హిందుజా గ్రూప్ చైర్మన్ కన్నుమూత



**న్యూఢిల్లీ:** ప్రముఖ వ్యాపార సంస్థ హిందుజా గ్రూప్ చైర్మన్ గోపీచంద్ పి హిందుజా కన్నుమూ శారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. లండన్‌లోని ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచిన ప్పుడు కుటుంబ వర్గాలు తెలిపాయి. హిందుజా సోదరులలో అగ్రజుడైన గోపీచంద్ చాలాకాలంగా అస్వస్థతతో ఉన్నారు. వాణిజ్య వర్గాల్లో 'జీపీ'గా పేరుపొందిన ఆయన హిందుజా కుటుంబంలో రెండో తరానికి చెందిన వారు. 2023 మేలో తన సోదరుడు శ్రీచంద్ మరణాంతరం గ్రూప్ సంస్థలకు చైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గోపీచంద్‌కు భార్య సునీత, కుమారుడు సంజయ్, ధీరజ్‌లు ఉన్నారు.గోపీచంద్ 1959లో ముంబై జైహింద్ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1959లో ఫ్యామిలీ బిజినెస్‌లో చేరారు. ఇండో-మిడిల్ ఈస్ట్ ట్రేడింగ్ ఆపరేషన్ల విషయంలో కీలకంగా వ్యవహరించారు.

# కోడ్ ఉల్లంఘన కేంద్ర మంత్రిపై కేసు



**పాట్నా:** బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియా నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు.మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో

# లక్షన్నర రావాల్సింది రూ. 2 నష్ట పరిహారం



**మహారాష్ట్ర :** రేయింబవళ్లు కష్టపడి రైతులు పంటలను పండిస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఇక చేతికి వచ్చిన పంట. వర్షం కారణంగా దెబ్బతింటుంది. దీంతో రైతుల వేదన వర్ణనాతీతం. వారి బాధలో కొంతైనా తీర్చేందుకు ప్రభుత్వాలు ఆర్థిక సాయం చేస్తుంటాయి. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు నష్టపరిహారం విడుదల చేసింది. అయితే ఓ రైతుకు కేవలం రూ. 2.30 మాత్రమే రావడంతో కన్నీరు పెట్టుకున్నాడు. అంతేకాక ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. వాస్తవానికి సదరు రైతుకు రూ.1.5 లక్షలకు పైగా పంట బీమా పరిహారం రావాల్సి ఉన్నా.. ఇంత తక్కువ మొత్తం జమ కావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. హారాష్ట్ర లోని పాల్ఘర్ జిల్లా శిలోత్తర్ గ్రామానికి చెందిన రైతు మధుకర్ బాబూరావు పాటిల్ ఈ చేదు అనుభవం ఎదుర్కొన్నారు. ఆగ్రో అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన రసీదు ప్రకారం. పీఎం ఫసల్ బీమా యోజనకింద పాటిల్ తన 2.51 హెక్టార్ల భూమికి రూ.1,53,110 పరిహారం పొందాల్సి ఉంది. ఈ ఏడాదికి గాను రూ.1,148.32 ప్రీమియం కూడా ఆ రైతు చెల్లించాడు. ఈ క్రమంలో ఇటీవల కొన్ని రోజుల నుంచి పంట నష్టపరిహారంకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లలో పడుతున్నాయి. అలానే శుక్రవారం పాటిల్‌కు డబ్బులు క్రెడిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. అయితే ఆ సందేశం చూసిన పాటిల్ షాకయ్యాడు. ఆయనకు కేవలం రూ.2.30 మాత్రమే తన ఖాతాలో జమ అయినట్లు అందులో చూపింది..

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపిస్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్దాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు.



ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయర్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యామోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి

---

# అమెరికా బాటలో కెనడా

**• భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ**

**టోరంటో,నవంబర్4:** అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు



ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

# ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ



**సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు**

**నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు**

**వాషింగ్టన్,నవంబర్4:** అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు.

# ఎల్ఐసీ పెట్టుబడులకు ఢోకా లేదు!




కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గౌతమ్ అదానీ కంపెనీలో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టింది అంటూ అమెరికన్ పత్రిక వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిన కథనం ఆధారంగా మన దేశ మీడియా ఎల్ఐసీ గురించి పలు అపోహలతో కూడిన ప్రచారాన్ని సాగిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో అయితే, అతిత్వరలో ఎల్ఐసీ మునిగిపోతుందని ప్రచారం జరిగింది. వాషింగ్టన్ పోస్టు కథనం వెలువడిన మరుక్షణమే ఆదానీ సంస్థలో జరిగిన పెట్టుబడుల గురించి ఎల్ఐసీ పత్రికా ప్రకటన జారీ చేసింది కానీ ఈ ప్రకటనలోని అంశాలన్నీ సంపూర్ణంగా మీడియా ప్రచారంలోకి తేలేదు. ఎల్ఐసీ చట్టం: 1938 సెక్షన్ 27ఎ ప్రకారం మొత్తం నిధులలో 85శాతం ప్రభుత్వ ఆమోదం ఉన్న (గవర్నమెంట్ అప్రూవ్డ్) సెక్యూరిటీలలోను బాండ్లలోను పెట్టే నిబంధన ఉన్నది. మిగతా 15శాతం నిధులను మార్కెట్ అనుకూలతలను బట్టి ఇతర మార్గాల్లో పెట్టుబడులుగా పెట్టే వెసులుబాటు ఉన్నది. ఎల్ఐసీ ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రైవేట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టకూడదన్న నిబంధన ఏమీ లేదు. అయితే ఎల్ఐసీ పెట్టుబడులను నిర్దేశించడానికి సంస్థాగతంగా ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అజమాయిషీ ఉంటుంది. అన్ని నిర్ణయాలూ బోర్డ్ ఆమోదంతోనే జరుగుతాయి. నిర్ణయాలు పక్షపాతంతో జరిగినట్టు ఎప్పుడూ వెల్లడి కాలేదు. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది%-% స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఎల్ఐసీ నామమాత్రమైన నష్టాన్ని కూడా చవిచూడలేదు. దీనికి ప్రధాన కారణం ఎల్ఐసీ ఒక దీర్ఘకాలిక పెట్టుబడిదారు అయివుండటం. అంటే మార్కెట్లో ఎన్ని ఒడుదుడుకులు ఏర్పడినా సుదీర్ఘ కాలంలో పెరుగుదల తథ్యం.ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడం ద్వారా ఏ కంపెనీకీ నిధులు బదిలీ చేయడం జరగదు. సాధారణంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు ప్రభుత్వ పెద్దల నుండి సూచనప్రాయ సందేశాలు ప్రజలకు వచ్చినట్టుగానే కంపెనీలకు కూడా వస్తాయి. అలాంటి సందర్భంలో మార్కెట్లను స్థిరపరచడానికి, కొన్ని కంపెనీల షేర్లు తక్కువ రేటుకు అందుబాటులో ఉన్న సందర్భంలో ఎల్ఐసీ వంటి సంస్థలు ముందుకొచ్చి ఆ షేర్లను కొనుగోలు చేస్తాయి. తర్వాత కాలంలో రెట్లు పెరగడం ద్వారా సంస్థ లాభపడి పాలసీదార్లకు పెద్ద మొత్తంలో బోనస్‌లు చెల్లించగలుగుతుంది. ఉదాహరణకు ఐడీబీఐ బ్యాంకులో పెట్టుబడులు పెట్టమని ప్రభుత్వం ఆదేశిస్తే, ఎల్ఐసీ ఆ పని పూర్తి చేసింది. ఆ తర్వాత కొంతకాలం ఐడీబీఐ షేర్ రేటు స్టాక్ మార్కెట్లో పడిపోయినా, ఇప్పుడు ఎల్ఐసీ కొనుగోలు చేసిన రేటుకు ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఇలా గతంలో కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, యూటీఐ, సత్యం కంప్యూటర్స్ వంటి వాటి రేట్లు మార్కెట్లో తక్కువ ధర పలుకుతున్నప్పుడు ఎల్ఐసీనే కాక అనేక ఇతర సంస్థలు కూడా కొనుగోలు చేసి తాము లాభం పొందడమే కాక మార్కెట్‌లోనూ స్థిరత్వాన్ని నెలకొల్పారు. స్టాక్ మార్కెట్లను స్థిరంగా ఉంచడానికి ఎల్ఐసీ ఒక ప్రభుత్వరంగ సంస్థగాను, చిన్న మొత్తాలను పొదుపులుగా సేకరించి పెట్టుబడులుగా మార్చే సంస్థగాను ఇలాంటి పని బాధ్యతాయుతంగా నెరవేరుస్తూ ఉన్నది. అంతేగాక, కొత్తగా మార్కెట్‌లో నమోదవుతున్న కంపెనీలను ప్రోత్సహించడానికి కూడా ఎల్ఐసీ లాంటి సంస్థలు పరిమితులకు లోబడి ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో పెట్టుబడులు పెడుతూ ఉంటాయి. ఈ ధోరణిని అనుసరించి ప్రస్తుతం అదాని సంస్థలో ఎల్ఐసీ పెట్టినవి పెట్టుబడులే గాని నిధుల బదలాయింపు కాదు.ఎల్ఐసీ ఒక పటిష్టమైన ప్రభుత్వ రంగ సంస్థ. కేవలం 3.5శాతం మాత్రమే వాటాలను స్టాక్ మార్కెట్లో విక్రయించింది. రానున్న రోజుల్లో మరో 10శాతం వరకు వాటాలను మార్కెట్‌లో ఉంచాలని, ఆ తదుపరి కాలంలో మొత్తంగా 25శాతం వాటాలను మార్కెట్లో ఉంచాలని సెబీ నిబంధనలు ఉన్నవి. ఇలా వాటాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగితే ప్రైవేట్ పెట్టుబడి పెరిగిపోతే, ఆ తరువాతి నిర్ణయాల్లో అధికారులపై ప్రభావం కచ్చితంగా ఉంటుంది. అలాంటప్పుడు ఎల్ఐసీ పెట్టుబడులకు ఇప్పుడున్న నిబంధనలు వర్తింపజేయడానికి కష్టం అవుతుంది. అందుచేతనే కాబోలు ఇన్సూరెన్స్ చట్ట సవరణలను సమూలంగా మార్పు చేయాలని, తద్వారా ఇప్పుడు ఏదైతే సెక్షన్ 27ఏ పెట్టుబడులను నిర్దేశిస్తున్నదో, దానిని పూర్తిగా మార్చివేసి ఇష్టానుసారంగా ఇన్వెస్ట్‌మెంట్ చేసుకునే వెసులుబాటును కల్పించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సఫలీకృతమైతే అప్పుడు ప్రభుత్వం లేదా ప్రైవేట్ ప్రాబల్యంతో జరిగే నిర్ణయాలు ఎల్ఐసీ పెట్టుబడులను కచ్చితంగా ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతానికి ఎల్ఐసీ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగానే ఉన్నది కాబట్టి తన నిధుల ఇన్వెస్ట్‌మెంట్‌ను నిబంధనలకు లోబడే కంపెనీలలో పెట్టుబడులుగా పెడుతున్నది. డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండోసారి అధ్యక్షుడైన తర్వాత యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్స్ (యుఎస్‌టీఆర్) ద్వారా భారత ఇన్సూరెన్స్ మార్కెట్‌ను నిర్దేశిస్తున్న ఐఆర్‌డీఏఐకి సూచనలు చేసే సాహసం చేస్తున్నది. ఇలా విదేశీ ఆర్థిక పెట్టుబడి ప్రాబల్యం పెరిగిన దరిమిలా, స్వదేశంలో జరుగుతున్న పెట్టుబడులపై ఆరా తీస్తూ వాషింగ్టన్ పోస్టు సదరు కథనాన్ని ఆశ్రిత పెట్టుబడి బదలాయింపుగా ప్రచురించినట్లు మనకు అర్థమవుతోంది.

# గోదుమకుంట ఎలిఫెంట్ ఇంక్లేవ్ లో డ్రైనేజీ పనులు ప్రారంభం

**- పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి**





**కీసర మండలం** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధి గోధుమకుంట ఎలిఫెంట్ ఎంక్లేవ్ కాలనీ వాసుల పిలుపుమేరకు రూపాయలు 10 లక్షల రూపాయల డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.మరియు గోధుమ కుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి , గోధుమకుంట మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ , కందాడి శ్రీనివాస్ రెడ్డి , చీర శ్రీశైలం, కాలనీ అధ్యక్షుడు నాగభూషణం, ట్రెజరర్ రాహుల్ , ప్రసాద్, రాజేష్ , అనిల్ , కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్** కోకాపేట్ లోని క్రీన్స్ విల్లాస్ లో మాజీ మంత్రి హరీష్ రావు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పరమర్శించారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ జీతయ్య బీఆర్ఎస్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో జవహర్ నాగర్ బీజేపీ నాయకులు




**కప్రా మండలం :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, ఆధ్వర్యంలో జవహర్ నాగర్ బీజేపీ నాయకులు జూబ్లిహిల్స్ ప్రచారం లో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన100 రోజుల్లోనే 6 హామీలను అమలు చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు హామీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని,బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని తెలియజేస్తూ జూబ్లీహిల్స్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ ను కమలం పువ్వుకి ఓటువేసి గెలిపించాలని జవహర్ నాగర్ బీజేపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గనాటే, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ ఇంచార్జీ ప్యారసాని వెంకటేష్, రాష్ట్ర ఓబిసి మోర్చా సహ కార్యదర్శి ప్రభు పూజా రి, జవహర్ నగర్ బిజెపి పశ్చిమ అధ్యక్షుడు కలికోట కమలాకర్, రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి రంగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లురంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా.శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్ మెంబర్.

# గుమ్మడిదలలో ఘనంగా సదర్ సమ్మేళనం

**- యాదవ సంఘం ఆధ్వర్యంలో**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**






**సంగారెడ్డి :** జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీలో సోమవారం రాత్రి యాదవ సోదరుల ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.పాడి పంటలు చక్కగా పండాలని గోవులను పూజించి దున్నపోతులను అలంకరించి ప్రత్యేక పూజలు , మంగళహారతులు ఇచ్చారు. దున్నపోతు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సదరు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న యాదవ సోదరులు అభినందించారు,సదర్ పండుగ మన సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళి యాదవ్, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి,యాదవ సంఘం సోదరులు నారాయణ యాదవ్, పాల సత్తయ్య యాదవ్, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, బాల్ రాజ్ యాదవ్,లడ్డూ యాదవ్,దాసరి సాయి యాదవ్,మురళి యాదవ్,వాసు యాదవ్,బాబు యాదవ్,టింకు యాదవ్,శ్రీనాథ్ యాదవ్,బాలు యాదవ్,భాను యాదవ్, దీపక్ యాదవ్,నవీన్ యాదవ్,రాజు యాదవ్,వినయ్ యాదవ్,విజయ్ యాదవ్,యశ్వంత్ యాదవ్, సంఘం సభ్యులు మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-: ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేస్తాం**

**- కళ్యాణ లక్ష్మి .షాది ముబా రక్ .సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**



**పుల్కల్ ప్రతినిధి :**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు .మల్లన్న గారి .దుర్గారెడ్డి అన్నారు మంగళవారం నాడు .పుల్కల్ మండల కార్యాలయం లో షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం సహాయ నిధి చెక్కులను. ఆయా గ్రామాల. లబ్ధిదారులకు .వారి చేతుల మీదుగా అట్టి చెక్కులనుఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే మడమతిప్పని తమ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని త్వరితగతిన అమలు చేసి తీరుతుంది అన్నారు . మండలంలోని 4 4మంది కి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా రూ .44 లక్షల రూ.5 వేల రూ 104 రూపాయల చెక్కులను అందజేశారు అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ 16 లక్షల 56వేల 500 లా రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు.అంతే కాకుండా మండలంలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 80 శాతం వరకు పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు నిరుపేదలు ముందుకు వచ్చి తమకు ఇల్లు కావాలంటే వెంటనే మంజూరు చేసి వారికి ఇంటి నిర్మాణ ధ్రువపత్రం అందజేయడం జరుగుతుందన్నారు. నిరుపేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాలేని కృషి చేస్తుందన్నారు అంతే కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ కాంగ్రెస్ పార్టీపనిచేస్తుందన్నారు .ముఖ్యంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయడంలో తమ పార్టీ ఎప్పటికీ ముందుంటుందన్నారు. అంతేకాకుండా తమ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆందోళన నియోజకవర్గం మంత్రి ఆకర్షణలు కృషి చేస్తున్నారన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ .ఆర్ ఐ వాహెద్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి. లక్ష్మారెడ్డి నాయకునిగోవర్ధన్ .బోయిన శ్రీనివాస్. మధుసూదన్. సంగమేశ్వర్ గౌడ్. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ఓ వెంకట్ రెడ్డి


**-: ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి ఎంపీ ఓ వెంకట్ రెడ్డి.**



**పుల్కల్ ప్రతినిధి :**
పుల్కల్ మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన లబ్ధిదారులు అట్టి పనుల నిర్మాణాలు త్వరితగ దిన పూర్తి చేయాలని ఎంపీ ఓ వెంకట్ రెడ్డి అన్నారు మంగళవారం నాడు ఇందిరమ్మఇళ్లను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేసి అట్టి పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే పొందాలని ఆయన అన్నారు అంతేకాకుండా నిర్మాణాల్లో పాటిస్తున్న పలు రకాల వస్తువులు నాణ్యతతో కూడిన వస్తువులుగా ఉండాలని ఆయన అన్నారు ఇకముందు రెండో విడత లో ఇందిరమ్మ ఇల్లు రాణి లబ్ధిదారులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు కావున గ్రామంలో ఎవరైనా నిరుపేదలు ఉంటే ఇల్లు కట్టుకునే స్తోమత ఉంటే వారు వెంటనే మండల కార్యాలయంలో దరఖాస్తు పెట్టుకోవాలన్నారు అట్టి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు కావున ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు ఇప్పటికే మండలంలో సుమారు 80 శాతం పనులు పూర్తి అయ్యాయని వాడికి సంబంధించిన బిల్లులు కూడా అందజేయడం జరిగిందన్నారు కావున లబ్ధిదారులు ఎవరు కూడా బిల్లుల కోసం నిరాశలు చెందవద్దన్నారు పనులు పూర్తి అయిన వెంటనే సకాలంలో బిల్లులు చెల్లిస్తామన్నారు కావున ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని సొంతగృహాలను నిర్మించుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రావణి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిలు సోమయ్య నర్సింలు విట్టల్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ :**





..మంగళవారం 132 – జీడిమెట్ల డివిజన్ “సన్మాన్ ట్రినిటీ విల్లాస్” సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలపై విన్నవించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... పెరుగుతు న్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో సన్మాన్ ట్రినిటీ విల్లాస్ లో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము శేఖర్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు

**హైదరాబాద్,నవంబర్,4,** ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి పర్యవేక్షణలో "కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్‌బీ ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు గాను కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును మంజూరు చేసింది.సామాజిక న్యాయ సాధనలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశక త్వంలో నడుస్తున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్)లో కీలక నాయకుడిగా ఎదిగిన శేఖర్ ఓయూ అధ్యక్షుడిగా,పలు జిల్లాలకు ఇన్‌చార్జ్‌గా తన సేవలను అందిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం యర్కారం గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించిన తల్లిదండ్రులు సరోజ–అంజయ్య దంపతులకు జన్మించిన శేఖర్ చిన్న వయసులోనే విద్యపట్ల ఆసక్తి పెంచుకొని, ఐదవ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే ప్రాథమిక విద్యను అభ్యసించారు. ఆపై ఎల్.బి.నగర్‌లో పదో తరగతి వరకు,ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి తక్కువ వనరులతోనే ఉన్నత విద్య వైపు అడుగులు వేశారు.నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడగా,విద్యార్థి నాయకుడిగా పోరాటాలలో ముందువరుసలో నిలబడి తన కృషితో అందరి దృష్టిని ఆకర్షించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ



ఆర్ట్స్ కాలేజీలో పీజీ పూర్తి చేసిన శేఖర్ ఒకవైపు సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే, మరోవైపు ఉన్నతవిద్యలో ప్రగతిని ఆపకుండా పీహెచ్‌డీ ప్రవేశం పొంది పరిశోధనలో ప్రతిభ చాటారు.డాక్టరేట్ బిరుదు అందుకున్న అనంతరం తనకు స్ఫూర్తిగా నిలిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను వారి నివాసంలో ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకున్నారు.పరిశోధన అవాంతరం లేకుండా పూర్తిచేయడానికి ఎంతో చొరవ తీసుకొని సహకరించిన తన గురువర్యులు ప్రొఫెసర్ వై. పార్థసారథి తో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలోని అధ్యాపకులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.చిన్నతనంలో కూలీ పనులు చేస్తూ మరోవైపు సామాజిక న్యాయం,సమానత్వ సాధన కోసం జరిగిన దండోరా ఉద్యమంలో నిబద్ధతతో పనిచేస్తూనే, విద్యను ఆయుధంగా



మార్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకున్న కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకవర్గం, విద్యార్థి సంఘాల నేతలు, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోయద్దు



**పాపన్నపేట,నవంబర్,4,** మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన ఎల్లాపూర్ వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ,రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి

**- జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ**

**సంగారెడ్డి,నవంబర్,4,** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు .. ఆదివారం సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బంగారు కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఉద్యోగానికి లేని విధంగా రాత పరీక్ష ద్వారా నియామకం అయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం 4 సంవత్సరాల ప్రొభిషన్ పీరియడ్ నిబంధన పెట్టి 7 సంవత్సరాలు పూర్తి అయిన జూనియర్



పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయకపోవడం అన్యాయం అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకలు అమలులో కీలకపత్ర పోషించే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధికరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కుమార్, బంగారు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 7 - 9వ తేదిలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు రాష్ట్ర మహాసభ

**- సిఐటియు రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు విడుదల.**



**పాపన్నపేట,నవంబర్,4,** మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మెదక్ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ అన్నారు. మంగళవారం ఆశా డే సందర్భంగా సిఐటియు రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగిందనీ అన్నారు.ఈ సందర్భంగా సి ఐ టీ యు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. ఆశా కార్మికులకు ఫిక్స్ వేతనం నిర్ణయించి అమలు చేయడం లేదన్నారు.

4లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం 26,000/- అమలు చేయడం లేదన్నారు. పని భారం పెంచుతూ శ్రమను దోచుకుంటుందన్నారు. ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పి.యఫ్, కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9 తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటిరోజు 7వ తేదీన బహిరంగ సభ ఉంటుందన్నారు. 8,9 తేదీలలో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కావున ఈ మహాసభల విజయవంతానికి కార్మికులు, కర్షకులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ పి హెచ్ సి నాయకులు సిఐటియు మండల నాయకులు అశోక్ పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న చేగుంట మండలం ముదిరాజ్ కమిటీ సంఘం

**చేగుంట నవంబర్ 4** చేగుంట మండల కేంద్రానికిచెందిన తిరుపతి కృష్ణ ముదిరాజు యాక్సిడెంట్ వల్ల మరణించినారు, వీరిది నిరుపేద కుటుంబము,వారికి ఎలాంటి ఆర్థిక వనరులులేవు, ఎలాంటి జీవనాధారం లేదు, పిల్లలు కూడా లేరు,అతని భార్య వికలాంగురాలు,కృష్ణ అంతిమ సంస్కరాలు కృష్ణతల్లి నిర్వహించింది,వీరి కుటుంబ పరిస్థితిని, వీరి ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న మండల కమిటీ సభ్యులు, అమరుని తల్లి 8500/- , రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్ మండల అధ్యక్షులు, బెదరబోయిన



నాగభూషణం ముదిరాజు జిల్లా కార్యదర్శి,కాశబోయిన భాస్కర్ ముదిరాజ్ మండల సంయుక్త ప్రధాన కార్యదర్శి,మద్ది లక్ష్మీ నరసయ్య ముదిరాజ్ చేగుంట అధ్యక్షులు ,తలారి లింగము ముదిరాజ్ కార్యదర్శి,చింతల సిద్ధి రాములు ముదిరాజ్ కోశాధికారి తిరుపతి ప్రశాంత్ ముదిరాజ్ మెట్టు రవి ముదిరాజ్ బుడ్డ ఎల్లం ముదిరాజ్,మెట్టు శంకర్ ముదిరాజ్ కుల పెద్దలు కుటుంబ సభ్యులు,బంధువులు,ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ జిల్లా కమిటీ తరఫున మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# పదోన్నతి పొందిన టీచర్లకు సన్మానం




**చేగుంట నవంబర్ 4** చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాల లో గత 7సంవత్సరా లు ఎస్. జి. టి లు గా విధులు నిర్వహించిన ప్రియదర్శిని, సంతోషిమాత టీచర్లు పదోన్నతులపై ఇతర పాఠశాలలకు వెళ్లినందున వడియారంలో పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు ఉపాధ్యాయులు వసంత,అమరేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

# బిహెచ్ఎల్ నుండి శబరిమల వరకు మహాపాదయాత్ర కార్యక్రమంలో భాగంగా 19వ రోజు పాదయాత్ర కర్ణాటక బాడర్ కు చేరుకొనడం జరిగిందని గురుస్వాములు తెలిపారు



**రామచంద్రపురం నవంబర్ 04** శ్రీ శబరిమల మహా పాదయాత్ర ఆధ్వర్యంలో బిహెచ్ఎల్ నుండి శబరిమల అయ్యప్పస్వామి ఆలయం వరకు మహా పాదయాత్ర కార్యక్రమం జరుగుతుంది




అందులో భాగంగానే 19 వ రోజుకు కర్ణాటక బార్డర్ పూజ చేసి స్వాముల ముందరమూ పాదయాత్ర కొనసాగిస్తున్నామని గురుస్వాములు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శబరిమల మహాపాదయాత్ర బృందం మాట్లాడుతూ ఈ మహా పాదయాత్ర కార్యక్రమం 19 వ రోజుకు చేరుకొనడం జరిగింది కర్ణాటక బార్డర్ పూజ చేయడం జరిగింది. నవంబర్ 23, 38 రోజులకు హరిహరపుత్ర అయ్యప్ప స్వామి శబరిమల కు మేము చేరడం జరుగుతుంది ఆ స్వామి వారి ఆశీస్సులతో మరెన్నో పాదయాత్ర కార్యక్రమాలు మా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బిహెచ్ఎల్ టెంపుల్ నుంచి చేయాలని ఆ స్వామివారి ఆశీస్సులు మా అందరి మీద ఉండాలని మేమందరం కోరుకొనడం జరుగుతుందని శ్రీ శబరిమల మహా పాదయాత్ర బృందం తెలిపారు.

# ఈనెల ఒకటి నుండి డిపాజిట్ సేకరణ మహోత్సవం

**- డిసిసిబి మేనేజర్ దీపక్ కుమార్**



**పాపన్నపేట,నవంబర్,4,** జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి నుండి 30 వరకు డిపాజిట్ల సేకరణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ మేనేజర్ దీపక్ కుమార్ వెల్లడించారు.మాస ఉత్సవాలలో భాగంగా ఆయన మండల కేంద్రమైన పాపన్నపేటలో మాట్లాడారు. ఇందులో భాగంగా స్వర్ణానిధి డిపాజిట్ పథకం చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఈ పథకంలో భాగంగా 444 రోజులకు గాను అత్యధిక శాతం 7.75 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియర్ సిటిజన్లకు 8.25 శాతం వడ్డీ ఇస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.తమ బ్యాంకులో లాకర్ సౌకర్యంతో పాటు గోల్డ్ లోన్ సౌకర్యం ఉందని ఆయన వెల్లడించారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పునస్కరించుకొని లక్షలాదిమంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ అన్నారు..

**అమీన్పూర్ నవంబర్ 4** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, రేపు బుధవారం కార్తిక పౌర్ణమి పునస్కరించుకొని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ టోకెన్ సిస్టం దర్శనానికి అభిషేకాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని అలాగే భక్తులు దీపోత్సవానికి కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం జరిగింది కొన్ని లక్షల మంది స్వామివారిని దర్శించుకొవడానికి రావడం జరుగుతుంది వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మేము మా కమిటీ మెంబర్స్ అందరం దగ్గరుండి చూసుకోవడం



జరుగుతుంది అలాగే ఉదయం 4 గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు జరుగుతాయి భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీసు వారి సహకారం కూడా మాకు కావాల్సిందిగా సిఐ నరేష్ కోరడం కూడా జరిగింది మా ఈవో శశిధర్ గారు మేమందరం కలిసి భక్తులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవడం జరుగుతుంది. అలాగే దీపోత్సవం కూడా సాయంత్రం వేళ జరుపుతాం కాబట్టి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ దీపోత్సవం కార్యక్రమంలో కూడా పాల్గొనాలని నేను కోరుకుంటున్నాను అని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ అన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు అవగాహన




**వేములవాడ, నవంబర్ 04 :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపిఏఐ (అడ్వాన్సుడ్ సైకలాజికల్ సర్వీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో వేములవాడ రిటైర్డ్ మండల విద్యాధికారి సురేష్ కుమార్ విద్యార్థుల మానసిక వికాసం పెంపొందించుట కోసం అవగాహన కల్పించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకొని వాటిని సాధించుటకు వారు చేయవలసిన సాధన గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, కోటేశ్వర్, సలాం, రాజు, హామీద్, బాలకృష్ణ, జ్యోతి, శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- ప్రతిరోజు చెత్త సేకరణ, శానిటేషన్ చేయాల్సిందే
- డిఎల్పిఓ సుధీర్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్04 :** గ్రామాల్లో పారిశుధ్యం పై సెక్రటరీలు పారిశుధ్యం పై ప్రత్యేకత వహించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ సూచించారు. మంగళవారం పినపాక మండలంలో ఆయన పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. సెక్రటరీలు విధిగా ప్రతిరోజు పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరించాలని , ఆ చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. అలాగే శానిటేషన్, బ్లీచింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో గ్రామపంచాయతీ పరిధిలో సెక్రటరీలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బేస్ బాల్ జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక




**సుల్తానాబాద్/ పెద్దపల్లి, నవంబర్ 04 :** జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బేస్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో జగిత్యాల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్బాల్ పోటీలలో సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల సాయి గణేష్ పదవ తరగతి, ఎస్ సాత్విక్ 9వ తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 7 నుండి 9వ తేదీ వరకు మహారాష్ట్ర షిరిడి లో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచడం ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ,సతీష్,మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మకు బోనాలతో బారులుదీరిన భక్తులు



**వేములవాడ, నవంబర్ 04 :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తులకు చలువ పందిళ్ళు వేశారు. ఈవో ఆదేశాలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం సిబ్బంది పర్యవేక్షణలో చూస్తున్నారు.

## చామనపల్లి పాఠశాలలో స్వచ్ఛ నీటి ప్లాంట్ ప్రారంభం

- విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సౌజన్యం




**కరీంనగర్,నవంబర్ 04** స్విట్జర్లాండ్కు చెందిన ఎఫ్డిఎంఎఫ్ సంస్థ సౌజన్యంతో, విమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చామనపల్లి ప్రాథమిక పాఠశాలలో ఆర్.ఓ. ప్యూరి ఫైడ్ వాటర్ ప్లాంట్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి జమున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన న దం పా య ా ల నం కల్పించడమే తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా స్వచ్ఛమైన తాగునీటి కోసం ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, ఉపాధ్యాయులు బుర్ర నాగరాజు, శ్రీనివాస్, రమాదేవి తదితరులు జమునకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగరేణి లో గుర్తింపు సంఘం ఏ ఐ టి యు సి పూర్తిగా విఫలం

- కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఐ ఎన్ టి యు సి మాత్రమే
- ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ ,మినిమం వేజ్ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్



**పెద్దపల్లి, నవంబర్ 04** రామగుండం 2 ఏరియా వైస్ ప్రెసిడెంట్ బాదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన ఏ ఐ టి యు సి పూర్తిగా వైఫల్యం చెందడంతో సింగరేణి యాజమాన్యంతో కుమ్మకుఅయి కార్మికుల సమస్యలను గాలికి వదిలి వేయడం జరిగిందని అన్నారు. అలాగే సింగరేణిలో పేరుకుపోయిన అన్ని పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గత 9 నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును తక్షణమే పునరుద్ధరించాలని, అలాగే ఇన్వలిడేషన్ కాని కార్మికులకు రివ్యూ మెడికల్ బోర్డు నిర్వహించాలని ,కారుణ్య నియామకాల కోసం మెడికల్ టెస్టులు పూర్తి చేసి, నియామక ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్న దాదాపు 300 మందికి వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలు,నూతన బదిలీ విధానం, కనీస 150 మస్టర్ల సర్క్యులర్ ఇవన్నీ వెంటనే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కంపెనీ లెవల్ స్ట్రక్చర్ మరియు జే సి సి సమావేశాలను వెంటనే నిర్వహించాలని, సింగరేణి కార్మికులందరికీ సొంత ఇల్లు కల నెరవేర్చే దిశగా ఐ ఎన్ టి యు సి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని, సంబంధిత మంత్రులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిపారు. కార్మికులపై పెర్క్స్ మీద ఉన్న ఇన్కమ్ టాక్స్ భారం తొలగించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, త్వరలోనే మాఫీ ప్రకటించనున్నామని తెలిపారు. సింగరేణిలో పెండింగ్లో ఉన్న మారుపేర్ల మార్పులు, విజిలెన్స్ కేసుల పరిష్కారం,డిస్మిస్ కార్మికుల పునరుద్ధరణ, కేడర్ స్కీమ్ అమలు,ఇవన్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మా ప్రభుత్వ హయంలో సంస్థ కోసం మరియు కార్మికుల కోసం మా యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త బొగ్గు బ్లాక్ నైని గనీ ప్రారంభం ద్వారా సింగరేణికి కొత్త ఊపిరి,సింగరేణి కార్మికులకు 34% లాభాల వాటా ఇప్పియడం జరిగింది. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ?5,500 లాభాల వాటా, జే బి సి సి ఐ లో ఐ ఎన్ టి యు సి కృషి ఫలితంగా ?1,03,000 పీ ఎల్.ఆర్ బోనస్ ఇప్పియడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా రూ. 1 కోటి ప్రమాద బీమా పాలసీ (ప్రీమియం లేకుండా) అమలులోకి వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్, కె. సదానందం, జనరల్ సెక్రటరీలు ఎం.డి. అక్రం, వికాస్ కుమార్ యాదవ్, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు గడ్డం కృష్ణ, నాచగోని దశరథం గౌడ్, గడ్డం తిరుపతి, మహిళా నాయకురాలు లలిత శ్రీ, అలాగే సెంట్రల్ నాయకులు వి. అశోక్, సురేష్, మధు, రాజ్ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.


## నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపిక అందజేత

- ప్రాణం ఆగినా, చూపు కొనసాగింది నేత్రదాత కుటుంబానికి అభినందనలు



**రామగిరి/పెద్దపల్లి, నవంబర్ 04** రామగిరి మండల కల్వచర్ల గ్రామానికి చెందిన కేశెట్టి రాజేశ్వరి ఈ లోకాన్ని విడిచిపెట్టినా, ఆమె చూపు మాత్రం సజీవంగానే ఉంది. ఆమె అమూల్యమైన నేత్రాలను దానం చేయడం ద్వారా ఇద్దరు వ్యక్తుల జీవితాల్లో వెలుగు నింపిన ఈ సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. మానవతా భావంతో చేసిన ఈ మహోన్నత నిర్ణయాన్ని గుర్తిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ మరియు సదాశయ ఫౌండేషన్ సంయుక్తంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సదా శయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి మరియు జాతీయ కార్యదర్శి లింగమూర్తి చేతుల మీదుగా నేత్రదాత కుటుంబానికి అభినందన జ్ఞాపికను అందజే శారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మనిషి తన జీవితంలో సేవ చేయడం గొప్పది, కాని మరణానంతరం కూడా మరొకరికి వెలుగు ఇవ్వడం అత్యున్నతమైన సేవ. ఇలాంటి నిర్ణయం తీసుకున్న కేశెట్టి రాజేశ్వరి గారి కుటుంబం సమాజానికి ప్రేరణగా నిలిచింది అని పేర్కొన్నారు. అలాగే వారు కుటుంబ సభ్యులైన కుమారులు సత్యనారాయణ, నాగరాజు, కుమార్తెలు అరుణ, స్వరూప, స్వప్న గార్లకు మరియు ఇతర కుటుంబ సభ్యులకు,బంధువులకు లయన్స్ క్లబ్ మరియు సదాశయ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్, సానా రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,దొంతుల సురేష్,కొత్త కమలాకర్, బంధువులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని నేత్రదాతకు గౌరవప్రదంగా నివాళి అర్పించారు.

## నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరు..జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 04 :** జిల్లాలో ఈసంవత్సరంలో న్యాయస్థానాల్లో 71 కేసుల్లో 82 మందికి జైలు శిక్షలు, జరిమానాలు,నేరనియంత్రణ,న్యాయస్థానాలలో న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని మంగళవారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి అక్టోబర్ కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయస్థానాల్లో డెబ్బది ఒకటి కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో ఎనభైరెండు మంది నేరస్తులకు జైలు శిక్షలు, జరిమానాలు విధించబడ్డాయని ఎస్పీ వివరించారు. న్యాయస్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలు హత్య సంబంధించి మూడు కేసులో ఐదు మంది నిదితులకు జీవిత జీవిత ఖైదు. వివిధ కేసులో జైలు శిక్షల వివరాలు. ఐదు సంవత్సరాల జైలు శిక్ష నాలుగు కేసులలో ఐదు మందినిదితులు. నాలుగు సంవత్సరాల జైలు శిక్ష ఒక కేసులో ఒక నిదితుడు. మూడు సంవత్సరాల జైలు శిక్ష పదకొండు కేసులలో పద్నాలంగు మంది నిదితులు. రెండు సంవత్సరాల జైలు శిక్ష రెండు కేసులలో ముగ్గురు మంది నిదితులు. ఒక సంవత్సరాల జైలు శిక్ష ఇరువది ఆరు కేసులలో ఇరువది ఎనిమిది మంది నిదితులు. దాదాపు కేసులలో ఇరువది ఆరు మంది నిదితులు ఉన్నరన్నారు. కాబట్టి సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరు, పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నాం. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయశిక్ష తప్పదు. అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు. జిల్లాలో మహిళలపై నేరాలు,మద్యం, గంజాయి, దొంగతనాలు, మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి, కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు,సీఐలు,ఎస్ఐలు, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ,తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఇల్లంతకుంటలో అలింకో ఉపకరణాలు, సహాయక పరికరాల ఎంపిక శిబిరం పరిశీలన

- ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 04 :** అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు సహాయ ఉపకరణాల పంపిణీకి నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆద్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న శిబిరాన్ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వృద్ధులకు ఎంపిక కోసం చేస్తున్న ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, వయో వృద్దులు ఉపకరణాలు, సహాయక పరికరాల గుర్తింపు కోసము క్యాంపులు నిర్వహిస్తున్నారని వివరించారు. అర్హులందరూ పాల్గొనాలని సూచించారు. దివ్యాంగులు యూడీఐడీ కార్డ్ కోసం మొబైల్ లేదా మీ సేవ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు కేటాయించిన తేదీల్లో దవాఖానకు వెళ్లాలని, అక్కడ అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, అందరితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు. అర్హులకు పరికరాలు అందిస్తున్న అలింకో బాధ్యులను అభినందించారు. శిబిరాల్లో అర్హత సాధించిన వారికి చేతి కర్రలు, చంక కర్రలు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రై సైకిళ్ళు, రోలేటర్స్, ఎం ఎస్ ఐ ఈ డీ కిట్ / ఎం ఆర్ కిట్, స్మార్ట్ కేన్, అంధుల చేతి కర్ర, ఎల్ బో క్రచ్చేస్, అంధ విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు సహాయక పరికరములు అందిస్తారని వెల్లడించారు. ట్రై పాడ్, టెట్రా ప్యాడ్,చేతి కర్రలు, వీల్ చైర్, వాకర్స్, వాష్ రూమ్ వీల్ చైర్, నడుం పట్టి, మెడ పట్టి, వినికిడి యంత్రాలు, ఫూట్ కేర్ యూనిట్, వాకింగ్ స్టిక్ విత్ సీట్, చంక కర్రలు, ఫోమ్ కుషన్, మోకాళ్ళ పట్టీలు, సహాయక పరికరములు ఇస్తారని తెలిపారు. దివ్యాంగులు, వృద్దులు కావాల్సిన పత్రాలు వెంట తీసుకుని రావాలని సూచించారు. ఈ నెల 6వ తేదీ గురువారం చందుర్తి రైతు వేదికలో, 7 వ తేదీన శుక్రవారం వేములవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయముల సముదాయంలో, 10వ తేదీన సోమవారం ముస్తాబాద్ రైతు వేదికలో, 11 వ తేదీన మంగళవారం సిరిసిల్ల సి.నా.రె. కళామందిరంలో శిబిరాలు నిర్వహిస్తారని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. శిబిరంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీడీఓ శశికళ, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో నిర్వహిస్తున్న ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు, కొనుగోళ్లు పరిశీలించారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలని అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సాయాన్ని వినియోగించుకొని నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఇల్లంతకుంట లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లును పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో లబ్ధిదారులు తమ కలల ఇంటిని పూర్తి చేసుకోవాలని సూచించారు. సందర్శనలో గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీఓ శశికళ, తదితరులు ఉన్నారు.

## శృంగేరి పీఠానికి బయల్దేరిన జగద్గురువులు

- ఘనంగా వీడ్కోలు పలికిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, నవంబర్ 04 :** హైదరాబాద్ నుండి ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి కి మంగళవారం రోజు న ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు అనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారద శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులతో తత్కరకమల సంజాతులు జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజులు తెలంగాణ లోని హైదరాబాద్ కొంపల్లి బాసర వేములవాడ అలాగే భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించి మంగళవారం ప్రత్యేక విమానంలో స్వామి శృంగేరి పీఠం బయల్దేరుతున్న నేపథ్యంలో స్వామి కి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధ కృష్ణ శర్మ,భక్తులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.

# బిల్లులు కట్టకుండా ఉడాయించారు
## శ్రీనగర్ క్రికెట్ లీగ్ నిర్వాహకులపై కేసు



శ్రీనగర్: ఇండియన్ హెవెన్ ప్రీమియర్ లీగ్నిర్వాహకులపై జమ్మూకశ్మీర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్లో నిర్వహించిన ఆ టోర్నీలో అంతర్జాతీయ క్రికెటర్లు పాల్గొన్నారు. ఆ టోర్నీలో క్రిస్ గేల్ కూడా ఆడుతు న్నారు. టోర్నీ నిర్వహించిన ఆర్గనైజర్లు హోటల్ బిల్లులు, పేమెంట్స్ ఇవ్వకుండా వెళ్లిపోయినట్లు ఫిర్యాదు నమోదు అయ్యింది. భారతీయ న్యాయ సంహితలోని రాజ్ బాగ్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. చీటింగ్ కేసును ఫైల్ చేశామని, దర్యాప్తు జరుగుతోందని సీనియర్ అధికారి చెప్పారు.అక్టోబర్ 25వ తేదీన లీగ్ ప్రారంభమైంది. బక్షీ స్టేడియంలో టోర్నీ చేపట్టారు. మొత్తం 8 జట్లు ఆ టోర్నీలో పాల్గొన్నాయి. స్పోర్ట్స్ మినిస్టర్ సతీష్ శర్మ దీన్ని ప్రారంభించారు. పంజాబ్లోని మొహాలీకి చెందిన యువ సొసైటీ అనే గ్రూపు ఈ టోర్నీ ఆర్గనైజ్ చేసింది. నవంబర్ 8వ తేదీన ముగియాల్సిన టోర్నీ ఆదివారం అర్థాంతరంగా ముగిసిపోయింది. బిల్లులు చెల్లించకపోవడం వల్ల నాన్ లోకల్ ఆటగాళు ఆడేందుకు నిరాకరించారు. నిర్వాహకులు బిల్లులు కట్టకుండా వెళ్లిపోయినట్లు హోటల్ సిబ్బంది చెప్పడంతో.. ఆటగాళ్లు, అఫీషియల్స్ ఖంగుతిన్నారు.అయితే టోర్నీ నిర్వహిస్తున్న వారి ఫోన్లు స్విచాఫ్ అయినట్లు అనేక మంది ప్లేయర్లు చెప్పారు. ఒక్కరికీ కూడా పేమంట్ జరగలేదని ఇంగ్లండ్ అంపైర్ మెలిసా జునిపర్ ఆరోపించారు. క్రికెట్ టోర్నీ నిర్వాహకులు ఉడాయించిన అంశంపై స్పందించేందుకు జమ్మూకశ్మీర్ క్రీడా మండలి దూరంగా ఉన్నది. ఆ టోర్నీతో తమకు ప్రమేయం లేదని పేర్కొన్నది. కేవలం వేదికను మాత్రం ఇచ్చినట్లు చెప్పింది. క్రీడా రాష్ట్రానికి చెడ్డ పేరు తెచ్చినట్లు జమ్మూకశ్మీర్ బీజేపీ ఆరోపించింది.

# వన్డే ప్రపంచకప్ విజయంతో పెరిగిన మహిళా క్రికెటర్ల క్రేజ్
## 100% పెరిగిన జెమీమా బ్రాండ్ వాల్యూ




వన్డే ప్రపంచకప్లో తడబాటు నుంచి గొప్పగా పుంజుకొన్న భారత జట్టు ఛాంపియన్గా అవతరించింది. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే విజయంతో మహిళా క్రికెట్ చరిత్రలో కొత్త చరిత్రను సృష్టించింది. దశాబ్దాల కలను సాకారం చేసుకునేందుకు మైదానంలో సర్వశక్తులు ఒడ్డిన హర్మన్ప్రీత్ కౌర్ బృందం.. ఎట్టకేలకు వన్డే వరల్డ్ కప్ను ముద్దాడింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్ల క్రేజ్ అమాంతం పెరిగింది. జెమీమా రోడ్రిగ్స్ స్మృతి మంధాన హర్మన్ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, షఫాలి వర్మ సహా పలువురి సోషల్ మీడియా ఖాతాల్లో ఫాలోవర్ల సంఖ్య రెట్టింపైంది. అంతేకాదు, వారి బ్రాండ్ వాల్యూ కూడా అమాంతం పెరిగింది. మహిళా క్రికెటర్ల బ్రాండ్ ఎండార్స్మెంట్ఫీజులు 25 శాతం నుంచి 100 శాతానికి పెరిగాయి. కొత్త ఎండార్స్మెంట్లే కాకుండా.. పాత వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఫీజులు 25 నుంచి 30 శాతం వరకూ పెరిగినట్లు సదరు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లో తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన జెమీమా రోడ్రిగ్స్ బ్రాండ్ వాల్యూ 100 శాతం పెరిగినట్లు సమాచారం. జెమీమా బ్రాండ్ ఎండార్స్మెంట్ ఫీజుగా ఇప్పటి వరకూ రూ.75 లక్షల వరకూ తీసుకుంటుండగా.. దాని విలువ ఇప్పుడు రూ.1.5 కోట్లకు చేరింది. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అనంతరం దాదాపు 10 నుంచి 12 బ్రాండ్లు తమను సంప్రదించినట్లు జేఎస్డబ్ల్యూ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ కరణ్ యాదవ్ తెలిపారు.ఇక దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ఇప్పటికే రెక్సోనా డియోడ్రెంట్, నైక్, హ్యుందయ్, హెర్బాలైఫ్, ఎస్బీఐ, గల్ఫ్ ఆయిల్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్లైఫ్ ఇన్సూరెన్స్ వంటి దాదాపు 16 బ్రాండ్లకు ప్రచారకర్తగా ఉన్నారు. ఒక్కో బ్రాండ్కు ఆమె రూ.1.5-2 కోట్ల వరకూ సంపాదిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.

# ఒకే జట్టులో కోహ్లీ, స్మృతి మంధాన




క్రీడా వార్తలు: మహిళల వన్డే ప్రపంచకప్ 2025విశ్వ విజేతగా భారత జట్టు అవతరించడంతో మగువల క్రికెట్కు దేశంలో ఆదరణ అమాంతం పెరిగింది. దశాబ్దాల నిరీక్షణకు తెరదించడంతో మహిళల క్రికెట్ బ్రాండ్ అట్టడుగు నుంచి టాప్ లోకి ఎగబాకింది. గత రెండు రోజుల నుంచి యావత్ భారత దేశం సంబరాల్లో మునిగి తేలుతుంది. ఇదే సమయంలో ఓ భిన్నమైన ఆలోచన తెరపైకి వచ్చింది. ఇప్పటి వరకు మెన్, ఉమెన్ విడివిడిగా క్రికెట్ ఆడుతున్నారు. అయితే ఇకపై మిక్స్ డ్ క్రికెట్ఆడితే బాగుంటుందనే అంశం తెరపైకి వచ్చింది. సమీప భవిష్యత్తులో టెన్నిస్, బ్యాడ్మింటన్ తరహాలోనే క్రికెట్లో కూడా మిక్స్డ్ టోర్నీలు జరిగే అవకాశం ఉందని టాక్.మహిళలు, పురుషుల క్రికెటర్లు కలిసి ఆడితే సూపర్ గా ఉంటుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. భారత జట్టు స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కలిసి స్మృతి మంధాన హర్మన్ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ బ్యాటింగ్ చేసే ఊహనే చాలా ఆసక్తిగా ఉందని మిక్స్డ్ టోర్నీ నిర్వహిస్తే ఆటకు మరింత ప్రాచుర్యం పెరుగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. 50 ఓవర్ల మ్యాచ్ కాకపోయినా కనీసం టీ20 ఫార్మాట్లోనైనా ఇలా మిక్స్ డ్ క్రికెట్ ఆడించాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. ఇదే సమయంలో కొందరు భిన్న వాదనలు వినిపిస్తున్నారు. క్రికెట్ లో మిక్స్డ్ ఈవెంట్ కుదరదని, జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్లో స్మృతి మంధాన బ్యాటింగ్ చేయగలదా? ఆ వేగాన్ని తట్టుకుంటారా? అని ప్రశ్నిస్తున్నారు.మహిళల క్రికెట్ ఎంత ఎదిగినా.. పురుషుల క్రికెట్ స్థాయిలో రాణించలేరని, ఇరువురి సామర్థ్యాల్లో కచ్చితంగా తేడా ఉంటుందని అభిప్రాయపడు తున్నారు. మహిళలు శక్తి స్వరూపులని, వారు సాధించలేనిది అంటూ ఏదీ లేదని, భవిష్యత్తులో మెన్ క్రికెటర్లకు ధీటుగా ఆడుతారని మరికొందరు ధీటు గా బదులిస్తున్నారు. క్రికెట్ అందరి ఆట అని, పురుషుల ఒక్కరి సొత్తే కాదని కూడా కామెంట్ చేస్తున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్లో భారత ఆటగాళ్ల ఫీల్డింగ్.క్రికెట్ కంటే మెరుగ్గా ఉందని గుర్తు చేస్తున్నారు.

# 2 ఏళ్లుగా టీమిండియాకు దూరం కట్చేస్తే
## 22 ఫోర్లు, 2 సిక్సర్లతో డబుల్ సెంచరీ



జైపూర్లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో జరుగుతున్న రంజీ ట్రోఫీ గ్రూప్ డి మ్యాచ్లో దీపక్ హుడా అద్భుతమైన డబుల్ సెంచరీ సాధించాడు. రాజస్థాన్ కెప్టెన్ మహిపాల్ లోమ్రార్ ముంబైతో జరిగిన మ్యాచ్లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. దీని ప్రకారం, ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్లో 254 పరుగులు చేసి ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, రాజస్థాన్ తొలి ఇన్నింగ్స్లో ఓపెనర్ సచిన్ యాదవ్ (92) 92 పరుగులు చేయడంతో మంచి ఆరంభాన్ని ఇచ్చింది. అందించాడు.ఆ తర్వాత మైదానంలోకి వచ్చిన దీపక్ హుడా తన అద్భుతమైన బ్యాటింగ్తో అందరి దృష్టిని ఆకర్షించాడు. మొదట్లో డిఫెన్సివ్ ఆటపై దృష్టి సారించిన హుడా, క్రీజులోకి స్థిరపడటంతో భీకరంగా బ్యాటింగ్ ప్రారంభించాడు. అలా చేయడం ద్వారా అతను తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.సెంచరీ తర్వాత కూడా బాధ్యతాయుతంగా బ్యాటింగ్ కొనసాగించిన దీపక్ హుడా 335 బంతుల్లో 22 ఫోర్లు, 2 సహాయంతో రాజస్థాన్ 6 వికెట్లకు 617 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. డి ఉన్న తర్వాత రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై జట్టుకు యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్లు అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. యశస్వి జైస్వాల్ 56 బంతుల్లో 8 ఫోర్లతో 56 పరుగులు చేయగా, ముషీర్ 32 పరుగులు చేశాడు. దీంతో ముంబై మూడో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 89 పరుగులు చేసింది.ముంబై ప్రస్తుతం 274 పరుగులు వెనుకబడి ఉంది. నాల్గవ రోజు బౌలింగ్ లేకుండా మ్యాచ్ను డ్రా చేసుకోవాలని చూస్తోంది. రాజస్థాన్ రోజు ముగిసేలోపు ముంబైని ఆలౌట్ చేస్తేనే ఈ మ్యాచ్లో గెలవగలదు. కాబట్టి, చివరి రోజున సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో గట్టి పోటీ ఎదురుకావచ్చు.రాజస్థాన్ ప్లేయింగ్ ఎలెవన్: అభిజిత్ తోమర్, దీపక్ హుడా, కార్తీక్ శర్మ, కునాల్ సింగ్ రాథోడ్ (వికెట్ కీపర్), మహిపాల్ లోమ్రార్ (కెప్టెన్), రాహుల్ చాహర్, సచిన్ యాదవ్, అశోక్ శర్మ, అంకిత్ చౌదరి, ఆకాష్ మహరాజ్ సింగ్, కుక్నా అజయ్ సింగ్.ముంబై ప్లేయింగ్ ఎలెవన్: యస్నవి జైస్వాల్, ముషీర్ ఖాన్, అజింక్యా రహానే, హిమాన్షు సింగ్, సిద్ధేష్ లాడ్, సర్ఫరాజ్ ఖాన్, షమ్స్ ములానీ, ఆకాష్ ఆనంద్ (వికెట్ కీపర్), శార్దూల్ ఠాకూర్ (కెప్టెన్), ఇర్ఫాన్ ఉమైర్, తుషార్ దేశ్పాండే.

# గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా





అత్యవసరమైనప్పుడు బంగారం అమ్మకుండానే గోల్డ్ లోన్ తీసుకునే అవకాశం ఉంది. చాలా బ్యాంకులు తక్కువ వడ్డీకే ఈ రుణాలను ఇస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ 8.35 శాతం వడ్డీతో అగ్రస్థానంలో ఉంది. ఇండియన్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, కెనరా బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ వంటి ప్రముఖ బ్యాంకులు కూడా తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. బంగారం అంటే భారతీయులకు ఎక్కడలేని సెంటిమెంట్ ఉంటుంది. వేడుక ఏదైన బంగారం కొనాల్సిందే. ఇక గత కొన్ని రోజులుగా బంగారం ధరలు భగభగమంటున్నాయి. అయితే అత్యవసరమైనప్పుడు బంగారం ఎంతో ఉపయోగపడుతుంది. బంగారం అమ్మకు ండానే గోల్డ్ లోన్ తీసుకోవచ్చు. చాలా బ్యాంకులు తక్కువ వడ్డీకే లోన్స్ అంది స్తున్నాయి. ఆ వివరాలను ఈ స్టోరీల తెలుసుకుందాం.. బంగారు రుణాలు తీసుకోవాలను కునే వారికి, రూ. 1 లక్ష రుణానికి (ఒక సంవత్సరం కాలపరి మితితో) వివిధ బ్యాంకులు అందిస్తున్న వడ్డీ రేట్లు మరియు వివరాలు ఇక్కడ ఉన్నాయి.పంజాబ్ నేషనల్ బ్యాంక్పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రస్తుతం అత్యంత తక్కువ వడ్డీ రేటును అందిస్తూ అగ్రస్థానంలో ఉంది. ఈ బ్యాంక్ 8.35 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తోంది. ఒక లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ వాయిదా రూ. 8,715 అవుతుంది.ఇండియన్ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ఇండియన్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్ రెండూ ఒకే రకమైన వడ్డీ రేటును అందిస్తున్నాయి. ఈ బ్యాంకులు 8.75 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తున్నాయి. లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ %జుఃవీ×% రూ. 8,734 అవుతుంది. కెనరా బ్యాంక్కెనరా బ్యాంక్ 8.95 శాతం వడ్డీతో బంగారు రుణాలను ఇస్తోంది. ఒక సంవత్సరం కాలపరిమితితో రూ. లక్ష రుణానికి, నెలవారీ రూ. 8,743 అవుతుంది.కోటక్ మహీంద్రా బ్యాంక్కోటక్ మహీంద్రా బ్యాంక్ 9.00 శాతం వడ్డీ రేటుతో బంగారు రుణాలను అందిస్తుంది. నెలవారీ రూ. 8,745 అవుతుంది.హెచ్డిఎఫ్సి బ్యాంక్హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఒక సంవత్సరం కాలపరిమితితో ఇచ్చే బంగారు రుణాలపై 9.30 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,759 అవుతుంది.బ్యాంక్ ఆఫ్ బరోడాబ్యాంక్ ఆఫ్ ఇండియాబ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండూ 9.40 శాతం వడ్డీతో గోల్డ్ లోన్స్ ఇస్తున్నాయి. లక్ష రూపాయల రుణానికి.. నెలవారీ రూ. 8,764 అవుతుంది.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియయూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 9.65 శాతం వడ్డీకి బంగారు రుణాలను ఇస్తోంది. ఒక సంవత్సరం కాలపరిమితితో రూ. లక్ష రుణానికి, నెలవారీ రూ. 8,775 అవుతుంది.యాక్సిస్ బ్యాంక్యాక్సిస్ బ్యాంక్ 9.75 శాతం వడ్డీ రేటుతో బంగారు రుణాలను అందిస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,780 అవుతుందిస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాదేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1 లక్ష బంగారు రుణాలపై 10 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ %జుఃవీ×% రూ. 8,792 అవుతుంది. ఇండస్ఇండ్ బ్యాంక్ఇండస్ఇండ్ బ్యాంక్ గోల్డ్ లోన్స్పై 10.50 శాతం వడ్డీ వసూల్ చేస్తుంది. దీనికి నెలవారీ రూ. 8,815 అవుతుంది.బంగారు రుణం కోసం దరఖాస్తు చేసే ముందు వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు వంటివి క్షున్నంగా చెక్ చేసుకోండి.

# ట్రంప్ టారిఫ్లు టెర్రరిజంతో సమానం




ట్రంప్ టారిఫ్లు. వాణిజ్య సంబంధాలపై భారతదేశం, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య.. యోగా గురువు, పతంజలి ఆయుర్వేద సహ వ్యవస్థాపకుడు బాబా రాందేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలను, ముఖ్యంగా వివిధ దేశాలపై విధించబడుతున్న భారీ సుంకాలను ఆయన తీవ్రంగా ఖండించారు. బాబా రాందేవ్ ఈ సుంకాలను నేరుగా "ఉగ్రవాదం"గా అభివర్ణించారు.. ఈ "ఆర్థిక యుద్ధాన్ని" మూడవ ప్రపంచ యుద్ధంతో పోల్చారు.'సుంకం ఒక భయంకరం': బాబా రాందేవ్బాబా రాందేవ్ అమెరికా ఆర్థిక విధానంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ చాలా కఠినమైన పదాలను ఉపయోగించారు. "టారిఫ్లు ఉగ్రవాదం, అవి చాలా ప్రమాదకరమైనవి. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, మూడవ ప్రపంచ యుద్ధం జరిగితే.. అది ఈ ఆర్థిక యుద్ధం" అని ఆయన అన్నారు. ఈ ప్రపంచ ఆర్థిక సంఘర్షణలో, పేద, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను కనీసం పరిగణనలోకి తీసుకోవాలని కూడా ఆయన నొక్కి చెప్పారు.బాబా రాందేవ్ అమెరికా ప్రస్తుత విధానాలను లక్ష్యంగా చేసుకుని, వాటిని "సామ్రాజ్య వాదం", "విస్తరణవాదం" అని పిలిచారు. కొంతమంది వ్యక్తులు ప్రపంచ శక్తిని, శ్రేయస్సును నియంత్రించే వ్యవస్థను ఆయన తీవ్రంగా విమర్శించారు. అటువంటి వ్యవస్థ ప్రపంచవ్యాప్తంగా అసమానత, అన్యాయం, దోపిడీ, సంఘర్షణకు దారితీస్తుందని బాబా రాందేవ్ స్పష్టంగా నమ్ముతున్నారు."ప్రతి ఒక్కరూ తమ సొంత సరిహద్దుల్లోనే ఉండి, అందరినీ కలుపుకుని ముందుకు సాగే సంప్రదాయాన్ని బలోపేతం చేసుకోవాలి. ప్రపంచ శక్తి, సంపద, శ్రేయస్సు, బలాన్ని కొద్దిమంది మాత్రమే నియంత్రిస్తే, అసమానత, అన్యాయం, దోపిడీ, సంఘర్షణ, రక్తపాతం ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తాయి" అని ఆయన హెచ్చరించారు. ఆర్థిక విధానాలు సాధారణ ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్న ప్రపంచ వ్యవస్థను ఈ వ్యాఖ్య నేరుగా ప్రశ్నిస్తుంది.ఈ ఆర్థిక యుద్ధానికి సమాధానం 'స్వదేశీ'.బాబా రాందేవ్ను ఇలాంటి ఆర్థిక యుద్ధానికి సమాధానం "స్వదేశీ" (భారతీయ నిర్మిత) ఉత్పత్తులను స్వీకరించడం కాదా అని అడిగినప్పుడు, ఆయన దానిని గట్టిగా సమర్థించారు. స్వదేశీ తత్వాన్ని ఆయన వివరంగా వివరించారు.. ఇది దేశీయ ఉత్పత్తులను కొనడానికే పరిమితం కాదు, దాని ప్రధాన సూత్రం అందరినీ కలిసి ఉద్ధరించే స్ఫూర్తి (సర్వోదయం)లో ఉందని అన్నారు."స్వదేశీ అనేది సమాజంలోని చివరి వ్యక్తి స్వావలంబన, స్వయం సమృద్ధి, ఉద్ధరణ తత్వశాస్త్రం" అని ఆయన అన్నారు. మహర్షి దయానంద్ నుండి స్వామి వివేకానంద వరకు, అనేక మంది గొప్ప భారతీయ వ్యక్తులు 'స్వదేశీ' ఆలోచనను సమర్థించారని బాబా రామ్దేవ్ గుర్తు చేశారు.స్వదేశీ సారాంశాన్ని వివరిస్తూ, "ఈ గొప్ప వ్యక్తులందరూ ప్రతి ఒక్కరూ ఉద్ధరించబడాలని చెప్పారు. అంకితభావంతో ఉండండి.. మిమ్మల్ని మీరు అభివృద్ధి చెందండి.. అలాగే మీ చుట్టూ ఉన్నవారిని, మీ పర్యావరణాన్ని ఉద్ధరించేలా చేసుకోండి. ఇదే స్వదేశీ మూలం" అని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యంపై రక్షణాత్మక విధానాలు ఆధిపత్యం చెలాయిస్తున్న సమయంలో, అనేక దేశాలు స్వావలంబన వైపు చూస్తున్న సమయంలో ఆయన ప్రకటన వచ్చింది.భారతదేశం %-% అమెరికా మధ్య సమస్య ఏమిటి?భారత దిగుమతులపై అమెరికా 50 శాతం భారీ సుంకాన్ని విధించడం గమనార్హం.. దీని వలన భారత ఉత్పత్తులు అమెరికన్ మార్కెట్లో పోటీ పడటం కష్టమైంది.ప్రస్తుతం, కొత్త వాణిజ్య ఒప్పందంపై భారతదేశం, అమెరికా మధ్య చర్చలు చివరి దశలో ఉన్నాయి. రష్యా చమురు కొనుగోళ్లను తగ్గించడానికి భారతదేశం అంగీకరించిందని అమెరికా శిబిరం నుండి నివేదికలు ఉన్నాయి. అయితే, ఈ అంశంపై భారత ప్రభుత్వం ఎల్లప్పుడూ స్థిరమైన, సార్వభౌమ వైఖరిని కొనసాగించింది.భారతదేశ ఇంధన స్వాతంత్ర్యం, అవసరాలను నిర్ణయించడంలో భారతదేశం సార్వభౌమాధికారం కలిగి ఉందని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పదేపదే నొక్కి చెబుతోంది. భారతదేశం చమురు ప్రధాన దిగుమతిదారు అని.. ఈ అస్థిర ప్రపంచ ఇంధన దృశ్యంలో భారతీయ వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ గతంలో స్పష్టం చేశారు. భారతదేశ దిగుమతి విధానాలు పూర్తిగా ఈ లక్ష్యంతో మార్గనిర్దేశం చేయబడ్డాయి.. ఇందులో ఇంధన వనరులను వైవిధ్యపరచడం (అంటే, వివిధ దేశాల నుండి కొనుగోలు చేయడం) దాని అవసరాలను తీర్చడం కూడా ఉంది.

# తగ్గుతున్న లాభాలు పెరుగుతున్న పోటీ
## ఇకపై బ్యాంకులకు కష్టకాలమే




దేశియ బ్యాంకింగ్ రంగ లాభాలు మున్ముందూ ఆశాజనకంగా ఉండకపోవచ్చన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది వరుస ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును ఒక శాతం (100 బేసిస్ పాయింట్లు) తగ్గించిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకు లూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించేశాయి. మరోవైపు డిపాజిట్లపై మాత్రం వడ్డీరేట్లు ఆ స్థాయిలో తగ్గలేదు. నిరుడు డిసెంబర్ నుంచి రుణా లపై వడ్డీరేట్లు 50 బేసిస్ పాయింట్లు తగ్గితే.డిపాజిట్లపై 30 బేసిస్ పాయింట్లే తగ్గాయి. బ్యాంకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీ ఇందుకు కారణమవగా.. లాభాలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది ప్పుడు. ఈ ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్కుగాను వివిధ బ్యాంకులు ప్రకటిస్తున్న ఆర్థిక ఫలితాలు ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బ్యాంక్ ఆఫ్ బరోడా (8.2 శాతం), బంధన్ బ్యాంక్ (88 శాతం), యాక్సిస్ బ్యాంక్ (26 శాతం), కొటక్ మహీంద్రా బ్యాంక్ (2 శాతం) లాభాలు గతంతో పోల్చితే నిరాశపర్చాయి. ప్రస్తుతం మెజారిటీ బ్యాంకు లు రుణాలపై ఫ్లోటింగ్ వడ్డీరేట్లను అమలు చేస్తున్నాయి.నోయిడా, ఘజియాబాద్, పుణె, థానే, హైదరాబాద్ (క్యామస్ క్యాప్రీ అపార్ట్మెంట్స్), చెన్నై, తూర్పు గోదావరి జిల్లాల్లో అంబానీ, ఆయనకు చెందిన కంపెనీల ఆస్తులు జప్తు అయ్యాయి. వీటన్నిటి విలువ రూ.3,083 కోట్లుగా ఉంటుందని ఓ ప్రకటనలో ఈడీ పేర్కొన్నది. దీనిపై అంబానీగానీ, ఆయన గ్రూప్గానీ ఇప్పటిదాకా స్పందించలేదు. కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్, రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్, రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ వంటి అంబానీ గ్రూప్ సంస్థలు ప్రజా ధనాన్ని మోసపూరితంగా దారి మళ్లించాయని ఈడీ గుర్తించింది. జైపూర్-రీన్గస్ హైవే ప్రాజెక్ట్ నుంచి రూ.40 కోట్లను రిలయన్స్ ఇన్ఫ్రా దుర్వినియోగం చేయడంపై ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్మెంట్ చట్టం (ఫెమా) కింద చర్యలు చేపట్టినట్టు ఈడీ చెప్తున్నది. దీంతో ఆర్బీఐ పాలసీ రేటు ఆధారంగా ఇవీ తగ్గిపోయాయి. ఫలితంగా బ్యాంకుల రాబడులూ పడిపోతున్నాయి.ఆర్బీఐ ఇంకా తగ్గిస్తే.ద్రవ్యోల్బణం అదుపులో ఉంటే.. వృద్ధిరేటుకు పెద్దపీట వేస్తామని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా గత ద్రవ్యసమీక్షలో చెప్పారు. దీన్నిబట్టి వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా తగ్గేందుకు వీలున్నది. పైగా అమెరికా టారిఫ్లు, రూపాయి విలువ పతనం వంటివి.. దేశ జీడీపీకి తప్పక మద్దతివ్వాల్సిన అవసరాన్ని సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలో బ్యాంకుల లాభాలు మరింతగా దిగజారవచ్చన్న అంచనాలైతే గట్టిగా వినిపిస్తున్నాయి.

బుధవారం, నవంబర్ 05, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# కిరణ్ అబ్బవరంను చూస్తుంటే చిరంజీవి గుర్తుకొస్తున్నారు




కిరణ్ అబ్బవరం లేటెస్ట్ సినిమా కే- ర్యాంప్ థియేటర్లలో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 03) హైదరాబాద్ లో ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. హీరో కిరణ అబ్బవరంతో పాటు చిత్ర బృందమంతా ఈ ఈవెంట్ కు హాజరైంది. అలాగే పలువురు సినీ ప్రముఖులు కూడా సందడి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "నిజంగా ఇది కే ర్యాంపే. వరసగా హిట్ల మీద హిట్లు కొడుతున్నారు మా తమ్ముళ్లు రాజేష్, శివ. సినిమా ఇండస్ట్రీలో వార్నింగ్స్ వర్కవుట్ కావు.. రాజకీయా ల్లో అవుతాయి. ఈ రోజు ఓ కుర్రాడి గురించి చెప్పాలి.. రాయచోటి అనే చిన్న ఊరు నుంచి వచ్చి బెంగళూరులో జాబ్ చేసి.. హీరో అయ్యాడు. మీకేదనిపిస్తే అది చేయండి.. మీ అమ్మ నాన్న కోసం మీ కలలు చంపుకోకండి. ఒక సినిమా హిట్ అవ్వగానే హే వాట్సాప్ వాట్సాప్ అంటూ కాల మీద కాలేసుకుంటున్న ఈ రోజుల్లో.. హిట్ల మీద హిట్లు కొడుతూ నా ఇంట్లో కుర్రాడిలాగా ఉన్నాడు కిరణ్ అబ్బవరం. కిరణ్‌ను చూస్తుంటే చిరంజీవి గారూ గుర్తుకొస్తున్నారు. రేపో మాపో భారతరత్న తీసుకోబోతున్న చిరంజీవిని నువ్వు ఆదర్శంగా తీసుకో. ఈ కుర్రాడు పని చేసిన ప్రతీ సినిమా కొత్త దర్శకుడితోనే. ఒక్క సినిమా హిట్టైతే లోకేష్ కనకరాజ్ తీసుకురా, రాజమౌళిని తీసుకురా, సుకుమార్‌ను తీసుకురా అంటారు.. కిరణ్ అబ్బవరంను చూసి నేర్చుకోండి. కొత్త వాళ్లకు అవకాశం ఇవ్వండి. మీరు ఒకరోజే కొత్త వాళ్లే కదా.. కిరణ్ వరసగా ఆరుగురు కొత్త దర్శకులను పరిచయం చేసాడంటే ధైర్యం, ఖలేజా ఉన్నోడు ఈ కుర్రాడు. కే ర్యాంప్ అంటే ఇదే. ఆస్తి వారసత్వంగా ఇవ్వొచ్చు.. తెలివి ఎవ్వడూ వారసత్వంగా ఇవ్వలేడు. 1000 కోట్లు ఇస్తా గబ్బర్ సింగ్ ఇస్తారా నాకు.. కష్టపడితే విజయం వస్తది.. వాట్సాప్ వాట్సాప్ అంటే రాదు. నీ ఫ్యూచర్ కే ర్యాంప్' అని ప్రసంగించాడు బండ్ల గణేష్.చోటాకే ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈ సినిమా ఫస్ట్ డే నెగిటివ్ టాక్‌తో మొదలైంది.. కానీ డే బై డే టాక్ పెరిగి బ్లాక్‌బస్టర్ స్టేజీకి వచ్చింది.. ఇలాంటి ఫలితం అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.. మా హీరో కిరణ్ అబ్బవరంతో పాటు అందరికీ థ్యాంక్స్' అని చెప్పుకొచ్చారు.'సినిమాను ఇంత బాగా ఆదరించినందుకు థ్యాంక్యూ.. నా ప్రతీ సినిమా అప్పుడు బండ్ల గణేష్ గారూ సపోర్ట్ చేస్తూ ఉంటారు. కిరణ్ అబ్బవరం గారూ ఈ సినిమా కోసం బాగా కష్టపడ్డారు.. అందరికీ థ్యాంక్స్' అని బ్రహ్మకడలి తెలిపారు.

# 'రాజా సాబ్' వాయిదా అంటూ వార్తలు



అగ్ర కథానాయకుడు ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం ది రాజా సాబ్. టాలీవుడ్ దర్శకుడు మారుతి ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జనవరి 09 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా విడుదల తేదీ వాయిదా పడబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరలవుతున్నాయి. అయితే ఈ వార్తలపై తాజాగా నిర్మాణ సంస్థ స్పందించింది. రాజాసాబ్ వాయిదా అంటూ వస్తున్న వార్తలు అబద్ధమని.. అనుకున్న తేదీకే రాజాసాబ్ రాబోతుందని తెలిపింది.జా సాబ్' సినిమాకు సంబంధించి వీఎఫ్ఎక్స్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం వేగంగా జరుగుతున్నాయి. జనవరి 9న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి గ్రాండ్‌గా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. డిసెంబర్‌లో అమెరికాలో భారీస్థాయిలో ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించే ప్లాన్ ఉంది. డిసెంబర్ 25 లోపు అన్ని పనులు పూర్తి చేసి ఫైనల్ కాపీని రెడీ చేస్తాం. ఈ సంక్రాంతి సీజన్‌లో థియేటర్లను హోరెత్తించేందుకు ప్రభాస్ 'రాజా సాబ్'గా సిద్ధంగా ఉన్నాడు. నిర్మాత విశ్వప్రసాద్ ఎలాంటి రాజీ లేకుండా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. దర్శకుడు మారుతి ప్రతి డీటెయిల్‌పై రెట్టింపు శ్రద్ధ పెడుతూ సినిమాను పర్ఫెక్ట్‌గా సిద్ధం చేస్తున్నారు అని నిర్మాణ సంస్థ తమ అధికారిక ప్రకటనలో తెలిపింది. సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు.

# అందాలు ఫుల్లు అవకాశాలు నిల్లు కేతికను పట్టించుకోని దర్శకనిర్మాతలు




సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. సినిమా ఇండస్ట్రీలో చాలా మంది హీరోయిన్స్ కు సంబంధించిన చైల్డ్ హుడ్ ఫోటోలు నిత్యం వైరల్ అవుతున్నాయి. అలాగే పైన కనిపిస్తున్న భామ ఎవరో గుర్తుపట్టారా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ కేతిక శర్మ. కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది.ఆకాష్ పూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా ఫ్లాప్ అయ్యింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో చేసింది. కానీ ఆ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది.మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.మొన్నామధ్య సింగిల్ అనే సినిమా చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో కేతిక అకౌంట్ లో మొదటి హిట్ పడింది. కానీ ఈ అమ్మడి ఆతర్వాత ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. అందంతో కవ్విస్తున్నా ఈ చిన్నదానికి మాత్రం ఆఫర్స్ రావడం లేదు.ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియా లో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దు గుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. ఇప్పుడు ఈ అమ్మడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. ప్రస్తుతం కేతిక చేతిలో సినిమాలు ఏవి లేవు. కానీ సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుం టుంది. ఈ అమ్మడి ఫోటోలకు మంచి క్రేజ్ ఉంది. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలు, హాట్ హాట్ పిక్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక తన అందాలతో కుర్రాళ్లకు మత్తెక్కిస్తోంది ఈ ముద్దుగుమ్మ. కేతిక క్రేజీ ఫోటోలకు అభిమానులు, నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. రెగ్యులర్ గా క్రేజీ ఫోటోలు, హాట్ హాట్ పిక్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక తన అందాలతో కుర్రాళ్లకు మత్తెక్కిస్తోంది ఈ ముద్దుగుమ్మ. కేతిక క్రేజీ ఫోటోలకు అభిమానులు, నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# నన్ను ఎవరైనా చూస్తే ఆ హీరో వెళ్లి పిచ్చికొట్టుడు కొట్టేవాడు



తెలుగులో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న హీరోయిన్స్ లిస్ట్ లో ముందు వరసలో ఉంటారు టబు. తెలుగులో ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఒకప్పుడు ఇండస్ట్రీని షేక్ చేసిన ఆమె ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తుంది. తెలుగు, తమిళ్ తోపాటు హిందీలోనూ సినిమాలు చేసి ఆకట్టుకుంటుంది సీనియర్ హీరోయిన్ టబు. నేడు టబు పుట్టిన రోజు. సోషల్ మీడియా వేదికగా అందరూ టబుకు విషెస్ తెలుపుతున్నారు. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగులో ఈ అమ్మడు చేసింది తక్కువ సినిమాలే కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. కాగా టబు హిందీలో ఎన్నో సినిమాల్లో నటించి మెప్పించింది. మొన్నామధ్య అల వైకుంఠపురంలో సినిమాలో కనిపించింది. ఇక హిందీలో సినిమాలు చేస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు టబు విలన్ గా మారనుందని తెలుస్తుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వస్తున్న కొత్త సినిమాలో టబు విలన్ గా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి.23ఏళ్లకే రూ. 250 కోట్లకు పైగా ఆస్తులు..ఈ సీరియల్ బ్యూటీ మామూల్ది కాదు భయ్యా..!ఇదిలా ఉంటే ఒకప్పుడు బాలీవుడ్ హీరోయిన్ తో రిలేషన్‌లో ఉందంటూ రకరకాల వార్తలు వచ్చాయి. ఆ హీరో ఎవరో కాదు అజయ్ దేవగన్. టబు అజయ్ కలిసి చాలా సినిమాల్లో నటించారు. అప్పట్లో అజయ్, టబు మధ్య ప్రేమాయణం నడిచిందని టాక్ ఉంది. అజయ్ దేవగన్ తో టబు ఎన్నో సినిమాల్లో చేసింది. ఈ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్. చిన్న తనం నుంచి టబు, ఆమె సోదరుడు సమీర్ , అజయ్ స్నేహితులట. అప్పట్లో నాకు 13 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఎవరైనా అబ్బాయిలు నా వెంట పడితే మా అన్నయ్యతో కలిసి అజయ్ వాళ్లని పిచ్చి కొట్టుడు కొట్టేవాడు. దాంతో అబ్బాయిలు నాతో మాట్లాడటానికి, నన్ను చూడటానికి కూడా భయపడేవారు అని చెప్పుకొచ్చింది టబు.అప్పుడు మెగాస్టార్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్.అలాగే తెలుగులో కింగ్ నాగార్జునకు టబుకు మధ్య సంథింగ్ సంథింగ్ అంటూ గుసగుసలు వినిపించాయి. కానీ తాము బెస్ట్ ఫ్రెండ్స్ అని క్లారిటీ ఇచ్చారు. ఇక తెలుగులో టబు వెంకటేష్ నటించిన కూలీ నెంబర్ వన్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కూలీ నెంబర్ 1' తర్వాత చాలా రోజులకి 'నిన్నే పెళ్లాడతా'లో నటించింది. ఆ సినిమాలో నాగార్జునతో టబు కెమిస్ట్రీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ తర్వాత 'చెన్నకేశవరెడ్డి', 'ఆవిడా ఆవిడే', 'అందరివాడు', 'పాండురంగడు', 'ఇదీ సంగతి' ఇసినిమాలు చేసింది. చివరిగా అల్లు అర్జున్ అల వైకుంఠపురంలో సినిమాలో నటించింది.

# మరీ ఇంత మంచివాడివెంటన్నా



బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టిన సెలబ్రెటీలల్లో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఒకే ఒక్కడు సుమన్ శెట్టి. ఎలాంటి నెగిటివిటీ లేకుండా హౌస్ మేట్స్ లోనే కాదు ప్రేక్షకుల మనసుల్లోనూ మంచి స్థానం సంపాదించుకున్నారు సుమన్ శెట్టి. తన ఆటతో ప్రేక్షకులను మెప్పిస్తునే.. టాస్క్ ల్లోనూ అదరగొడుతున్నాడు. అలాగే అందరితోనూ సమానంగా ఉంటూ హౌస్ లో ఎలాంటి నెగిటివిటీ లేని కంటెండర్ గా పేరు తెచ్చుకున్నాడు సుమన్ శెట్టి. సుమన్ శెట్టో టాస్క్ ల్లోనూ.. అలాగే సంచలక్ గా ఉన్నపుడు. అదేవిధంగా కెప్టెన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడూ ఒకరిద్దరితో మాత్రమే కాకుండా అందరితోనూ సమానంగా ఉంటూ.. తప్పుంటే తప్పు అని ఒప్పు ఉంటే ఒప్పు అని చెపుతున్నాడు సుమన్ శెట్టి.23ఏళ్లకే రూ. 250 కోట్లకు పైగా ఆస్తులు..ఈ సీరియల్ బ్యూటీ మామూల్ది కాదు భయ్యా.కాగా తాజాగా విడుదల చేసిన బిగ్ బాస్ 9 లేటెస్ట్ ఎపిసోడ్ ప్రోమోలో సుమన్ శెట్టి కన్నీళ్లు పెట్టుకున్నాడు. దాంతో ఆయన ఫ్యాన్స్ కూడా ఎమోషనల్ అవుతున్నారు. అసలేమైందంటే.. లేటెస్ట్ ప్రోమోలో హౌస్ మేట్స్ కు ఓ టాస్క్ ఇచ్చాడు బిగ్ బాస్. గార్డెన్ ఏరియాలో కొన్ని వెళ్ళాలి.. కాగా ఆకారిగా ఎవరు చేరుకుంటారో.. వారి చేతిలో ఎవరి బొమ్మ ఉంటుందో వారు నామినేషన్ లోకి వస్తారు అని చెప్పాడు బిగ్ సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్.. ఇప్పుడు క్రేజీ హీరోయిన్.ముందుగా సంజన రీతూ గురించి చెప్పింది. మొదటి నుంచి నేను ఒంటరిగానే గేమ్ ఆడుతున్నా.. కానీ రీతూ గేమ్ లో ఎక్కడో డిమాన్ పవన్ కంట్రిబ్యూషన్ కనిపిస్తుంది అని తన పాయింట్ చెప్పింది. దాంతో రీతూ కూడా వాదించింది. ఆతర్వాత తనూజాకు సంజనకు మధ్య వాదన జరిగింది. అలాగే తనూజాకు దివ్యకు మధ్య కూడా చిన్న వాదన జరిగింది. ఫైనల్ గా సుమన్ శెట్టి ఆఖరిలో మిగిలిపోవడంతో అతని దగ్గర తనూజ బొమ్మే ఉండటంతో.. నా ఫాల్ట్ కాబట్టి నేను నెమ్మదిగా వెళ్ళాను కాబట్టి తనుజను నామినేట్ చేయాలి అని నేను అనుకోవడం లేదు.. నాకు నేనే నామినేట్ చేసుకుంటున్నా అన్నాడు సుమన్. సుమన్ మాటలకు అందరూ షాక్ అయ్యారు. తర్వాత ఎమోషనల్ అయ్యి కన్నీళ్లు పెట్టుకున్నాడు సుమన్ శెట్టి. ఈ వీడియో పై సుమన్ శెట్టి అభిమానులు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.



# పాట చిత్రీకరణలో రవితేజ సినిమా

మాస్ మహరాజా రవితేజ75వ చిత్రం 'మాస్ జాతర'ఇటీవలే జనం ముందుకు వచ్చింది. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న ఈ సినిమా అభిమానులను సైతం నిరాశ పర్చింది. 'మాస్ జాతర' పరాజయాన్ని పట్టించుకోకుండా రవితేజ మాత్రం తన 76వ చిత్రం షూటింగ్ లో బిజీగా ఉన్నాడు. కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ హీరోగా ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఓ సినిమా నిర్మిస్తున్నారు. ఆషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్ లో జరుగుతోంది. ఈ డాన్స్ నంబర్ కోసం ఫ్లోర్ లో భారీ సెట్ ను వేశారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మాస్ ఆడియెన్స్ ను అలరించేలా ఈ డాన్స్ నంబర్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ను బిగ్ కాన్వాస్ లో హోల్సమ్ ఎంటర్ టైనర్ గా కిశోర్ తిరుమల తెరకెక్కిస్తున్నారని సుధాకర్ చెరుకూరి తెలిపారు. రవితేజ 'మాస్ జాతర'కు సంగీతాన్ని సమకూర్చిన భీమ్స్ సిసిరోలియో ఈ సినిమాకూ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఎమోషనల్ కథాంశాలను తెరకెక్కించడంలో సిద్ధహస్తుడైన కిశోర్ తిరుమల ఈ సినిమాను ఫుల్ ఫ్లెడ్జ్ ఫ్యామిలీ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఆషికా రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పాట చిత్రీకరణ ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్ లో జరుగుతోంది. ఈ డాన్స్ నంబర్ కోసం ఫ్లోర్ లో భారీ సెట్ ను వేశారు. ఈ పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. మాస్ ఆడియెన్స్ ను అలరించేలా ఈ డాన్స్ నంబర్ ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ను బిగ్ కాన్వాస్ లో హోల్సమ్ ఎంటర్ టైనర్ గా కిశోర్ తిరుమల తెరకెక్కిస్తున్నారని సుధాకర్ చెరుకూరి తెలిపారు. ఎలక్ట్రిక్ ఎనర్జీతో ప్రేక్షకులను అలరించే రవితేజ ఇందులో న్యూ స్టైలిష్ లుక్ తో కనిపించబోతున్నారని సుధాకర్ చెరుకూరి చెబుతున్నారు. మరి గత కొన్నేళ్ళుగా సరైన సక్సెస్ లేక సతమతమౌతున్న రవితేజ ను ఈ సినిమా అయినా సక్సెస్ ట్రాక్ ఎక్కిస్తుందేమో చూడాలి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com